

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 259 | ది. 23-12-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 259 | Date : 23-12-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన
- ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్
- బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం



**అమరావతి,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు..** అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు ..** మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%-%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు.

# తరుచూ తాగునీటి పరీక్షలు చేపట్టాలి

- మూడు రీజియన్లల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు
- ప్రజల కోణంలో ఆలోచించే ప్రభుత్వ సేవలందించాలి
- ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ప్రజల కోణంలో ఆలోచించేలా అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న సేవలు ఏ విధంగా అందుతున్నాయనే అంశంపై ఆరా తీశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ప్రజలకు సంతృప్తికరంగా సేవలందించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఎలా చూస్తున్నారనే కోణంలో విశ్లేషించాలి... దానికి అనుగుణంగా సేవలందించడంలో మార్పులు చేర్పులు చేసుకోవాలి. గంజాయి కట్టడిపై పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలి... రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు మరింతగా అమలు చేయాలి. గంజాయి కట్టడిపై మూడు రీజియన్లల్లో చేపట్టే అవగాహన కార్యక్రమాల్లో నేనూ పాల్గొంటాను. గంజాయి నివారణకు, డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు చాలా వరకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అయినా అందర్నీ భాగస్వాములను చేసేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించాలి. గంజాయి, డ్రగ్స్ కు సంబంధించి మూడు ప్రాంతాల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేద్దాం. అమరావతి, తిరుపతి, విశాఖల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు పెట్టండి. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాల్లో ప్రజా భాగస్వామ్యం ఉండేట్టుగా చూడాలి. వీధి దీపాలు, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు. సరఫరా చేసే తాగునీటికి సంబంధించిన పరీక్షలు చేపట్టాలి... వాటిని ప్రజలకూ వివరించాలి. ఎక్కడైనా తాగునీటిలో కలుషితం జరిగిందని వెల్లడైతే... అలెర్ట్ కావాలి. హాస్టళ్లల్లో తాగునీటి, పారిశుద్ధ్యం వంటి విషయాల్లో ఏ మాత్రం అలక్ష్యం చేయొద్దు. ఆర్వో ప్లాంట్లు లేని హాస్టళ్లల్లో త్వరితగతిన ప్లాంట్లను ఏర్పాటు చేయండి. క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయాలకు రావాల్సిందే. ఫైళ్ల మానిటరింగ్, అటెండెన్స్ వంటి అంశాలను ఆర్టీజీ సెంటర్ ఎప్పటికప్పుడు నివేదించాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్తు

## -ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



**తిరుపతి,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో 'కరెంటోళ్ళ జనబాట' కార్యక్రమాన్ని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. తిరుపతి జిల్లా పాకాల మండలంలోని మొగరాల గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్ ను ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళీమోహన్ లతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం 'కరెంటోళ్ళ జనబాట' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది డిస్కం పరిధిలోని గ్రామాల్లో 11 కెవి, ఎల్ టి, వ్యవసాయ విద్యుత్తు లైన్లను పరిశీలించి, కిందకు వేలాడే తీగలను సరి చేయడం, వాలిపోయిన విద్యుత్ స్తంభాలను మార్చడం, అవసరమైన చోట్ల ట్రాన్స్ఫార్మర్ల దిమ్మెల ఎత్తును పెంచడం, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయడం, పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాల్లో విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కూడా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వినియోగదారుల సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ పై వినియోగదారుల్లో మరింతగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి సాంకేతిక నైపుణ్యం, ప్రజా అవగాహనే ఆయుధాలు

## -స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

- సిద్ధార్థ అకాడమీలో 'సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్ సెంటర్' ప్రారంభం
- సైబర్ సెక్యూరిటీ రంగంలో యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు



**విజయవాడ, డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అంతే స్థాయిలో సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని, దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రజల్లో అవగాహన కూడా చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, కే.వి. రావు గారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన "కే.వి. రావు సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్" విభాగాన్ని గౌరవ స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ.. దేశం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న తరుణంలో బ్యాంకింగ్, ఆరోగ్యం, పాలన వంటి ప్రతి రంగం టెక్నాలజీపై ఆధారపడి ఉందన్నారు. నేరం జరిగిన తర్వాత నిజాన్ని వెలికితీయడానికి డిజిటల్ ఫోరెన్సిక్, నేరం జరగకుండా అడ్డుకోవడానికి సైబర్ సెక్యూరిటీ కీలకమని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్, న్యాయ వ్యవస్థ, ఐటీ రంగాల్లో సైబర్ నిపుణులకు భారీ డిమాండ్ ఉందన్నారు. ప్రస్తుతం సైబర్ మోసాలు చాకచక్యంగా జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పీకర్ గారు సూచించారు. తెలియని లింక్‌లను క్లిక్ చేయడం, ఓటీపీలు (OTP) చెప్పడం, లాటరీల పేరుతో వచ్చే మెసేజ్ లను నమ్మడం వల్ల బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతున్నాయన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. ఈ కేంద్రం ద్వారా స్వర్ణాంధ్ర ఏ2047, వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు యువత తమ శక్తిని వినియోగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు , సిద్ధార్థ అకాడమీ మేనేజ్మెంట్ సభ్యులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేగా పథకంలో కేంద్రం వాటా తగ్గింపు సమంజసం కాదు

- సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ వినతిపత్రం



**అమరావతి, డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సమంజసం కాదని, దీనిపై కేంద్రంతో మాట్లాడి మహాత్మాగాంధీ పేరును కొనసాగించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో పాటు రామకృష్ణ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్ పథకానికి ఇచ్చే 90 శాతం నిధులను 60 శాతానికి కేంద్రం కుదించిందని, 40 శాతం నిధులను రాష్ట్రం భరించాలంటే ఏపీ సహా పలు రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని సీఎంతో అన్నారు. అదే విధంగా 100 నుంచి 125 రోజులకు పనిదినాలు పెంచుతామని కేంద్రం చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకు కుటుంబానికి సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటి వరకూ హక్కుగా ఉన్న ఈ చట్టంలో సవరణల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కష్టంగా మారుతుందని, వెంటనే సవరణలను వెనక్కి తీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలని కోరారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయం

- ఉద్యోగుల సంక్షేమం వైపు మా అడుగులు వేస్తాం
- ఏపీ ఎన్‌జీజీవో నగర కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక
- భారీగా తరలివచ్చిన ఉద్యోగులు
- ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్





**విజయవాడ, డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీ ఎన్‌జీజీవో అడుగులు ముందుకు వేస్తోందని.. సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయబోమని, సానుకూల దృక్పథంతో డిమాండ్ల సాధనకు చిత్తశుద్ధితో కృషిచేస్తామని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ విజయవాడ నగరశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్‌జీవో హోంలో జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీకి భారీగా ఉద్యోగుల తరలివచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ 75 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేడు ఉద్యోగులు పొందుతున్న ప్రతి సౌకర్యం సాధించడం వెనుక కేవలం ఏపీ ఎన్‌జీజీవో అవిరళ కృషి మాత్రమే కారణమన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎన్నో అలుపెరగని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఏపీ ఎన్‌జీజీవో సంఘం చేపట్టిన ప్రతి కార్యక్రమం, డిమాండ్ల సాధన పోరాటాలకు విజయవాడ నాందిగా నిలిచి.. విజయాలను చవిచూసిందన్నారు. అలాంటి ఘన చరిత్ర కలిగిన విజయవాడ నగరశాఖ పాత్ర ఎంతో కీలకమన్నారు. నగరశాఖలో సేవలందించిన ఎంతోమంది అగ్రనాయకులుగా ఎదిగారని.. ఇందుకు కారణం వారు ఉద్యోగులకు అందించిన సేవల్లో అంకితభావం చూపడమేనన్నారు. గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం దశల వారీగా పరిష్కరించేందుకు ముందుకు రావడం ఆశాజనకమన్నారు. గత ఆరు నెలల కాలంలో ఎన్నో సమస్యలను రాష్ట్ర సంఘం ప్రభుత్వం ముందు ఉంచిన తరుణంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ప్రధాన ఆర్థిక సమస్యలు, వైద్య సేవలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించే దిశగా ప్రభుత్వం చాలా వేగంగా స్పందిస్తోందన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన 12వ పీఆర్సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు మెడికల్ రియింబర్స్‌మెంట్, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టామని, త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు

**నగర శాఖ నూతన కార్యవర్గం:** ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ విజయవాడ నగరశాఖకు జరిగిన ఎన్నికల్లో 21 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడం జరిగిందని.. అధ్యక్షునిగా మలేరియా విభాగానికి చెందిన సీహెచ్ సివిఆర్ ప్రసాద్, సహాధ్యక్షులుగా సహకార శాఖకు చెందిన పి.రాజశేఖర్, కార్యదర్శిగా నీటిపారుదల శాఖకు చెందిన ఎస్.కె.నజీరుద్దీన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సాంకేతిక విద్యా విభాగానికి చెందిన సిహెచ్ మధుసూదనరావు, కోశాధికారిగా వ్యవసాయశాఖకు చెందిన డి.ఎస్.ఎన్. శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పశుసంవర్ధక శాఖకు చెందిన ఖాసిం సాహెబ్, పంచాయతీరాజ్‌కు చెందిన ఎం.శ్రీనివాసరావు, ఐటీఐకి చెందిన టి.విద్యాసాగర్, వాణిజ్య పన్నులకు చెందిన జి.ఎన్.వి రత్నకుమార్, మహిళా విభాగ ఉపాధ్యక్షురాలుగా వైద్యారోగ్య శాఖకు చెందిన బి.విజయశ్రీ, సంయుక్త కార్యదర్శులుగా స్టేట్ ఆడిట్ శాఖకు చెందిన బి.నాగమల్లేశ్వరరావు, ఆర్ అండ్‌బీకి చెందిన కె. శివశంకర్, ఎన్‌సీసీకి చెందిన జి.అనిల్ కుమార్, ఈఎస్ఐకి చెందిన ఎస్. భాస్కర నాయుడు, జాయింట్ సెక్రటరీగా గ్రామ, వార్డు సచివాలయాలకు చెందిన ఎస్కే మహబూబ్ బాషా, మహిళా విభాగ జాయింట్ సెక్రటరీగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగి బి.శ్వేత, డీఈసి సభ్యులుగా ఏపీజీఎల్ఐకి చెందిన ఎం. రాంబాబు, ఎస్ఆర్ఆర్ కళాశాలకు చెందిన జి.మురళి, అటవీశాఖకు చెందిన జి.శ్రీనివాసరావు, గ్రామవార్డు సచివాలయాలకు చెందిన ఎం.శశిధర్, సిద్ధార్థ మెడికల్ కళాశాలకు చెందిన వి.దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వీవీ ప్రసాద్ వెల్లడించారు. సహాయ ఎన్నికల అధికారిగా జి.రామకృష్ణ, పర్యవేక్షకులుగా బి.సతీష్‌కుమార్‌లు వ్యవహరించారు. నూతన కార్యవర్గానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, జిల్లా అధ్యక్షకార్యదర్శులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, ఏపీ ఎన్‌జీజీవో మాజీ నాయకులు జి.నారాయణరావు, కంకి సత్యనారాయణ, టి.రాజారావు, ఎండీ ఇక్బాల్, కోనేరు రవి, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.'

## పల్స్ పోలియో సూపర్ సక్సెస్

● మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిందని 98 శాతం చిన్నారులకు పోలియో డ్రాప్స్ అందించి ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పోలియో రహిత సమాజానికి వారధి వేశారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు అన్నారు. మండల వైద్యాధికారికె శ్రీనివాసరావు సారధ్యంలో 45 బూత్ లు, రెండు మొబైల్స్, బస్టాండ్ లోనూ వెరసి 48 చోట్ల 4078 మంది చిన్నారులు మండలంలో ఉండగా 39 95 మందికి పోలియో చుక్కలు ఒక్క రోజులోనే వేయటం ఆనందదాయకమని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో మాధురి, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘరా సన్మానం నిర్వహించిన నరేగా ఉద్యోగులు



**విస్సన్నపేట,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** స్థానిక ఎంపీపీ గద్దల మల్లయ్యకు నరేగా ఏపీవో రామారావు ఆధ్వర్యంలో పట్టు శాలువా కప్పి సుగంధ పరిమళాలు వెదజల్లే పూల బొకేతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కటకం



**పెడన,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులు 2023-24 సెకండ్ ఇన్స్టాల్మెంట్ తో పట్టణంలో గల స్థానిక 7వ వార్డు లో నిర్మాణం జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులను సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాదు సోమవారం పరిశీలించారు. ఎండి.ఖలీల్ ఇంటి వద్ద నుంచి పిచ్చుక మిధున ఇంటి వద్దవరకు అంచనా విలువ సుమారు 10 లక్షల రూపాయలతో కొత్తగా ఏర్పాటు చేయుచున్న సిమెంట్రోడ్డు ను కటకం తో పాటు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు కాంట్రాక్టర్ ఎ ఆర్ మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు

## కొండపర్వ వైసీపీ గ్రామ అధ్యక్షుని ఉదారత



**విసన్నపేట,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామానికి చెందిన వైసిపి సోషల్ మీడియా సోల్జర్ సిద్దెల మంగయ్య కుమారుడు జస్వంత్ వైరల్ ఫీవర్, లివర్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ విస్సన్నపేట శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉన్న విషయం తెలుసుకున్న గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గొట్టిపూళ్ల చంద్రశేఖర్ పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎవరికి ఏ కాస్టం వచ్చిన ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పైడిపాల కన్నయ్య, కారంగుల ప్రసాద్ , పాలాటి రవి కిరణ్, మొలుగుమాటి. రామారావు. రామానుజం. ఆడిమెల్లి మరేశ్వరావు తదితరులు వున్నారు.

## రేమల్లె గ్రామంలోపల్స్ పోలియో కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** పిల్లల ఆరోగ్యమే భవిష్యత్తు అనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమం బాపులపాడు మండలం రేమల్లె గ్రామం లో సచివాలయం వద్ద పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్, యూనిట్ ఇంచార్జ్ గుడివాడ విజయ ఆనంద్, సీనియర్ నాయకులు దొనవల్లి వెంకటేశ్వరరావు ,యనమదల శ్రీనివాసరావు, బెజవాడ శివ నాగ ప్రసాద్, చల్లగుల్ల లక్ష్మణరావు, లింగవరపు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న వైసీపీ కార్యకర్తను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ గద్దల మల్లయ్య, వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు లు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తండ్రి మంగయ్యని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి ప్రకాష్, దస్తగిరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రెడై జాతీయ సదస్సులో మల్లాది కాసి విశ్వనాథ్ యాదవ్ కీలక పాత్ర









**విజయవాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** డిసెంబర్ 19, 20 తేదీలలో ఢిల్లీలో నిర్వహించిన క్రెడై జాతీయ సదస్సులో క్రెడై టెక్నికల్ కన్వీనర్గా విజయవాడ కు చెందిన యువ ప్రముఖ బిల్డర్ మల్లాది కాసి విశ్వనాథ్ యాదవ్ ముఖ్యపాత్ర పోషించారు. రియల్ ఎస్టేట్ మరియు మౌలిక వసతుల రంగాల భవిష్యత్తును నిర్దేశించే కీలక అంశాలపై జరిగిన ఈ సదస్సు అత్యంత ప్రాధాన్యతతో సాగింది. ఈ సదస్సుకు గౌరవ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, అలాగే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరై తమ విలువైన అభిప్రాయాలతో చర్చలకు మరింత బలం చేకూర్చారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో జరిగిన సన్నిహిత, పరస్పర చర్చ సదస్సుకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విధానాలపై ఆయన చూపిన స్పష్టత, దూరదృష్టితో కూడిన ఆలోచనలు క్రెడై సభ్యులకు దిశానిర్దేశం చేశాయి. ఈ జాతీయ సదస్సులో క్రెడై టెక్నికల్ కన్వీనర్ మల్లాది కాసి విశ్వనాథ్ యాదవ్ జీఎస్టీ, రేరా అమలు, పట్టణ ప్రణాళిక వంటి కీలక అంశాలపై విలువైన సూచనలు, ఆచరణయోగ్యమైన ప్రతిపాదనలు ఉంచారు. ఆయా అంశాలపై ఆయన చేసిన సూచనలు సదస్సులో విస్తృత చర్చకు దారితీశాయి. మొత్తంగా, ఢిల్లీలో డిసెంబర్ 19, 20 తేదీలలో నిర్వహించిన ఈ క్రెడై జాతీయ సదస్సు రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచింది. ఈ సదస్సులో మల్లాది కాసి విశ్వనాథ్ యాదవ్ పాత్ర ప్రత్యేకంగా ప్రశంసనీయమైనదిగా నిలిచింది.

## దాడిశెట్టి రాజా రాజకీయ అజ్ఞాని బుల్లెట్ వాసు ధ్వజం



**కాకినాడ/తుని,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి దాడిశెట్టి రాజా తన రాజకీయ అపరిపక్వతను చాటుకుంటూ అజ్ఞానంతో మాట్లాడుతున్నారని తుని జనసైనికుల నాయకులు బుల్లెట్టు వాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వంపై మాట్లాడే స్థాయి ఆయనకు లేదని తుని నియోజకవర్గ జనసేన శ్రేణులు నిప్పులు చెరిగారు. పవన్ కళ్యాణపై,ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, జనసేన రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుల్లెట్ వాసు, సీనియర్ నాయకులు బోనం చినబాబు, దండెం రామకృష్ణ తదితరులు దాడిశెట్టి రాజా వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసమో అధికారులను బదిలీ చేయడానికో కాదు అని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో భ్రష్టు పట్టిన అని అన్నారువ్యవస్థను ప్రక్షాళన చేసి,ప్రజలకు సుపరిపాలన అందించడమే పవన్ ఏకైక లక్ష్య మన్నారు. అధికారుల పనితీరులో రాజకీయ ప్రమేయం ఉండకూడదని, వారు స్వేచ్ఛగా,నిజాయితీగా పనిచేసే వాతావరణాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని స్పష్టం చేశారు. బదిలీల రాజకీయం వైసీపీ నైజం అని ఎదేవా చేశారు. ఎస్పీ బదిలీపై దాడిశెట్టి రాజా చేస్తున్న వ్యాఖ్యలను తప్పు పట్టారు. తానేదో గొప్ప విజయం సాధించినట్టు, ఎస్పీని బదిలీ చేయించానని గొప్పలు చెప్పుకోవడం రాజా అజ్ఞానానికి,వైసీపీ సంస్కృతికి నిదర్శనం అని అన్నారు. అధికారులను కీలుబొమ్మలుగా మార్చి, బదిలీల అస్త్రాన్ని చూపి వారిని భయభ్రాంతులకు గురిచేయడం వైసీపీ నాయకులకు అలవాటనారు. కానీ ఇది ప్రజా ప్రభుత్వం అని అధికారులను భయపెట్టి అరాచకాలు చేసే రోజులు పోయాయి అని హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో తిరస్కరించినా బుద్ధి రాలేని నాయకులు ఎప్పటికీ వైఎస్సార్ సీపీ లోనే ఉన్నారని తెలిపారు. ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాల్చి వాత పెట్టినా దాడిశెట్టి రాజాలో మార్పు రాలేదని నాయకులు విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజా పక్షాన నిలబడి పని చేస్తోందని, ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అద్దేపల్లి బాలాజీ, డైరెక్టర్లు బొప్పన రాంబాబు,పాల్నాటి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం నేరమా? వారిపై కేసులా !

● మేము ఏంటి మేము చేసిన తప్పేంటి ● వైసీపీ నేతలు ఆగ్రహం



**విస్సన్నపేట,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో వైసీపీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డి జన్మదిన ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా వైద్య శాఖ అధికారుల అనుమతితో తిరువూరు వైద్యశాల నందు రక్తదాన శిబిరాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ ఏర్పాటు చేసినట్లు జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్ మీడియా సమావేశంలో చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని జిల్లా వైద్య అధికారులు అనుమతితో వైద్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని వందమందికి పైగా రక్తం అందించగా వారిలో ఐదుగురితోపాటు మరొక 15 మందిపై అనుమతులు లేకుండా లోనికి వచ్చారని మరుసటి రోజు కేసు నమోదు చేశారన్నారు. సెక్యూరిటీ అనుమతి లేకుండా లోనికి వెళ్లి పై ఫ్లోర్ లో రక్తదాన శిబిరానికి సంబంధించిన వసతులను తాము ఎలా ఏర్పాటు చేసుకోగలమని వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల మల్లయ్య, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, జిల్లా అధికార ప్రతినిధి ముంగ జయరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లెపా%శీ% లక్ష్మయ్య, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి జయకర్, వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్, వైసీపీ నాయకులు చిన్నప్ప తదితరులు మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం చేసిన వారిని రక్తాన్ని దానం చేసిన వారిపై కేసులు పెట్టడం ఇది ఒక కొత్త తరహా రాజకీయం అని పై అధికారులు అనుమతి లేకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అందించిన రక్తదానం ఎక్కడకు చేరిందని పై ఫ్లోర్ లో దాతలు అందించిన సిబ్బంది సహకారం లేకుండా వైద్యశాఖ అధికారుల అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్లిందని రాబోయే కాలంలో రక్తదానం చేయాలంటే ప్రజలు భయపడతారన్నారు.

## తూరంగి గ్రామాన్ని కాలుష్యం నుండి కాపాడండి

● పిజిఆర్ఎస్ లో పితాని పిర్యాదు





**కాకినాడ రూరల్,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో శ్రీ తురంగేశ్వర నగర్ ఇండ్ల మధ్యన అనధికారికంగా యాసిడ్ ట్యాంకర్ల ద్వారా ప్లాస్టిక్ డబ్బాలలోకి ఫిల్లింగ్ చేస్తున్నారు. దీనిపై పిజిఆర్ ఎస్ కు జనసేన నాయకులు మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటావని తెలియజేయడం జరిగింది. అలాగే యానం రోడ్డులోని రైస్ మిల్లు నుండి ధాన్యం దూగర రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రయాణికుల పైబడి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని తక్షణ దీనిని నివారించవలసిందిగా ఫిర్యాదు చేయడం జరిగింది. సంబంధిత పొల్యూషన్ అధికారులు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సదరు మిల్లు పై చర్యలు తీసుకుంటావని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చంద్రగూడెం జడ్పీ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**మైలవరం(చంద్రగూడెం),డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు%-%గణిత రంగానికి ఆయన చేసిన కృషి అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించా రు. అలాగే వివిధ గణిత అంశాలపై క్విజ్, టేబుల్ మెమరీ టెస్ట్, ఫోర్ ఆపరేషన్స్ స్పీడ్ టెస్ట్, చార్టు లు మరియు వర్కింగ్ మోడల్స్ పోటీలు అన్ని తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. ముఖ్య అతిథి విచ్చేసిన మోర్ల వెంకట రోశాలు మాట్లాడు తూ విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు టి.సుమిత్రా దేవి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఒక గొప్ప భారతీయ గణిత శాస్త్రవేత్తని, ఆయన సిద్ధాంతాలు నేటికీ ఆధునిక గణిత పరిశోధనల్లో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. డిసెంబర్ 22ను ఆయన జ్ఞాపకార్థం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు గణిత అంశాలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గణిత ఉపాధ్యాయులు బి.సూర్య ని అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొం దిన విద్యార్థినీ విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతుల ను స్థానికులు చంద్రగూడెం పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు, గాళ్ల నాగేశ్వరరావు ల సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బి. సూర్య, ఎం.రవికుమార్, జి. రాజ్యలక్ష్మి, టి.రమాదేవి, జి.రామకృష్ణ, వి. హర్ష నందిని తదితరులు పాల్గొన్నారు.

## నందమూరు లో రైతులకు బ్యాలెట్ బాక్స్ టెస్ట్



**పెడన,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు గ్రామంలో మినుము పంట సంబంధించి పొలంబడి కార్యక్రమం లో భాగంగా సోమవారం రైతులకు ప్రీ ఎవాల్యూయేషన్ టెస్ట్ (బ్యాలెట్ బాక్స్ టెస్ట్) నిర్వహించడం జరిగినది. మినుము పంట రకాలు విత్తన శుద్ధి ప్రాముఖ్యత,కలుపు మందులు పిచికారి గురించి చర్చించడం జరిగినది. మినుము పంట విత్తిన వెంటనే పెండి మిథలిన్ మందు ఒకటి నుండి వన్ పాయింట్ ఫైవ్ లీటర్స్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. 20 నుండి 25 రోజుల వ్యవధి తర్వాత గడ్డి జాతి కలుపు ఉన్నట్లయితే విప్ సూపర్ 250 ఎం.ఎల్ లేదా టర్గ సూపర్ 400 ఎం ఎల్ లేదా అజిల్ 250 ఎం.ఎల్ పిచికారి చేయాలి. గడ్డి మరియు వెడల్పాటి ఆకుల కలుపు ఉన్నట్లయితే పారషూట్ 200ఎం ఎల్ లేదా పటేలా 300ఎం ఎల్ పిచికారి చేయాలని రైతులకు సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సజ్జా జెన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు కీర్తి సుభాష్ మీనాక్షి పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏపీపీ వెంకన్నబాబు ప్రత్యేక పూజలు





**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు ఏపీపీ గా బాధ్యతలు తీసుకున్న భోగిరెడ్డి వెంకన్న బాబు ఆదివారం ఉదయం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ వచ్చిన వెంకన్న బాబుకు సీనియర్ జర్నలిస్టులు అట్లూరి రాజశేఖర్, పరుచూరి రామకృష్ణ లు హనుమాన్ ఆలయం వద్ద స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శించుకున్న వెంకన్న బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి వేద ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎమ్మెన్నార్ కన్సల్టెన్సీలో వెంకన్న బాబుకు ఆయన మిత్రులు అట్లూరి రాజశేఖర్, పరుచూరి రామకృష్ణ తదితరులు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాల అందించి సన్మానించారు. సందర్భంగా వెంకన్న బాబు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితుల పక్షాన వాదించి వారికి న్యాయం జరగాలని చూస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏపీ గా నియమించిన కూటమి ప్రభుత్వానికి, బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దుల నాగరాజు, ఇంటి దేవసహాయం, నల్లగంచు రామకృష్ణ, ఎస్సీ నాయకులు తొమ్మండ్రు నవీన్ కుమార్, గాలంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఐదు చోట్ల ఘనంగా నిర్వహించడం జరిగింది. మిఠాయిలు పంచి కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి వారి యొక్క అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గూడవల్లి సుధాకర్, జిల్లా పార్టీ నాయకులకు కోడేబోయిన బాబి, గండిచిన్నారావు, ఎంపీటీసీ దాసరి నిర్మల, అల్లాడి తెరిసా, రాయిశివ పార్వతి, వేముసిలువరాజు, వెలగపల్లిమరియన్న, అలుగుల పిల్ల నాగరాజు, పులివర్తి సుబ్బారావు, తమ్ముండ్రు రమేష్, బెజవాడ చందు, బొడ్డు యోహాను రాజు, దోసరి సుధీర్, బేతాళ వినయ్, మహేష్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21, (వార్తాప్రభ) :** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి సోమ వారం ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శనశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. గొప్ప గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జన్మదినం డిసెంబర్ 22 సందర్భంగా, జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. ఆయన చిన్న వయసులోనే గణితాన్ని అందరికీ అర్థమయ్యేలా తీర్చిదిద్దారన్నారు. భారతదేశంలోనే నంబర్ వన్ గణిత శాస్త్రవేత్త అని అన్నారు. గణితం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, ప్రాముఖ్యతను తెలపడానికి డిసెంబర్ 22న సంబరాలను జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్, ప్రిన్సిపల్ శ్రీ రామారావు, గణిత అధ్యాపకురాళ్లు సౌజన్య, నీలవేణి, ప్రత్యూష, శివకుమారి, అధ్యాపకులు పార్వతి, స్వర్ణ, ఫిజికల్ ట్రీనర్ కిరణ్ సాగర్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం




**గాజులరామారం, డిసెంబర్ 22, (వార్తాప్రభ) :** గాజులరామారం125 డివిజన్ పరిధిలోని శివపురి కాలనీలో పెండింగ్లో ఉన్న సీసీ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం శివపురి కాలనీలో పర్యటించిన అధికారులు సీసీ రోడ్డు కొలతలను తీసుకొని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ రంజాన్, డి.నవీన్, కాలనీ అధ్యక్షులు బండారి శ్రీధర్, అడ్వైజర్లు బూర్ల ముకేష్, బూర్ల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టలు షాప్ ని ప్రారంభించిన కార్పొరేటర్ "రాగం"



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టల షాప్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బట్టల షాపును ప్రారంభించుకోవడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు.ఈ షాప్ తో మొదలుకొని అంచలంచెలుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా మీ వ్యాపారం సాగాలని కోరుతూ.. మరెన్నో షాప్ లను ప్రారంభించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గడ్డం వెంకటేష్ కవిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, చంద్రకళ,జయ,భాగ్యలక్ష్మి, కుమారి,కళ్యాణి,సుధారాణి, రోజా,హరి,మల్లేష్,శ్రీనివాస్, రమణ,కుమార్,నీలకంఠ రెడ్డి, రెడ్డి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### విజయ వినాయక ఆలయములో మైనంపల్లి ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి నియోజకవర్గం లోని వాణి నగర్ లో విజయ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ స్థలంలో మఠం నిర్మాణానికి ఎండోమెంట్ కమిషనర్ తో మాట్లాడి ఆలయఅభివృద్ధికి సహకరించాలని కోరారు. వాణి నగర్ లోని రోడ్డు, డ్రైనేజీ పైప్ లైన్ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సంబంధిత పనికి నిధులను మంజూరు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్, వెంకటేష్ యాదవ్,బీకే శ్రీనివాస్,గుండా నిరంజన్, జీడి సంపత్ గౌడ్, పార్థసారథి ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాదే ప్రవంతి అను నేను.....!!

● జనం బాటలో నడుస్తా ● ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా ● ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తా ● ఎమ్మెల్యే సహకారంతో ప్రజా పాలన






**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**గాదే ప్రవంతి అను నేను..... నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని ఆకెనపల్లి సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు గాదే ప్రవంతి. ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ మీడియాతో మాట్లాడారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన జనం బాటలో నడుస్తా అని అన్నారు. ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తా అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో ప్రజా పాలన సాగిస్తానని అన్నారు. ఆకెనపల్లి గ్రామ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రతి విషయాన్ని ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మంత్రం పాటిస్తానని ప్రమాణం చేశారు.

# జనం కోసమే జీవనం...పోరాటం!!

● చలి... రాత్రి... కటిక నేల బలాదూర్ ● తెగిస్తే పోయేదేముంది...ప్రాణం తప్ప ● ఆకుల మల్లేష్ కుటుంబానికి అండగా నిలుస్తా ● నమ్మిన వారికోసం తల నరుక్కోవడానికైనా సిద్ధమే ● బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**జనం కోసమే జీవనం...పోరాటం అని నిస్వార్థపు రాజకీయ నాయకుడిగా నిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ పిట్ట కొంచెం కూతగనం.... చిచ్చరపిడుగు, పిన్నవయసు రాజకీయ నేతగా రామగుండం నియోజకవర్గంలో అధికారపక్షం, ప్రతిపక్షం, వివిధ రాజకీయ పార్టీలు ఇలా ఎవరి నోట విన్న, సామాజిక మాధ్యమాలలో ఫైర్ బ్రాండ్ నేతగా భరోసాగా నిలుస్తున్నారు బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆకుల మల్లేష్ వ్యాపార భవనాన్ని కూల్చివేసిన నేపథ్యంలో సత్యాగ్రహ దీక్ష పేరిట గత రెండు రోజులుగా నిద్రాహారాలు మాని అక్కడే బైఠాయించి అందరినీ ఏకం చేస్తూ డిమాండ్ సాధనే లక్ష్యంగా పోరాటం కొనసాగిస్తున్నాడు. చలి... రాత్రి... కటిక నేల బలాదూర్ అంటూ నమ్మిన వారికోసం తల నరుక్కోవడానికైనా సిద్ధమే అంటూ పోరాటపటిమ ప్రదర్శిస్తున్నాడు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధిత కుటుంబానికి ఇల్లు కట్టించి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలి అని డిమాండ్ చేస్తున్నాడు. యువ నాయకుడిగా చేస్తున్న తన పోరాటానికి రామగుండంలోని వివిధ వర్గాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు సంఘీభావం తెలుపుతూ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలపడం ప్రస్తుతం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హాట్ టాపిక్.

# "ఇన్నోవేషన్ ఐడియాస్"తో ఫ్యూచర్!!

● ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం విద్యార్థులకు లాభదాయకం ● "జాబ్ హెూల్డర్స్"గా కాకుండా "జాబ్ క్రియేటర్స్"గా అవతరించండి ● అవసరమైన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోండి ● "ఇండస్ట్రియల్ విజిట్స్"తో ఆలోచనలను రేకెత్తించండి ● ఎంఎస్ఎంఈ రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ రెడ్డి ● ఎంఎస్ఎంఈ ఈడీసీ కరీంనగర్ మేనేజర్ దేవేందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థులకు "ఇన్నోవేషన్ ఐడియాస్"తో ఫ్యూచర్ ఉంది అని ఎంఎస్ఎంఈ రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ రెడ్డి, ఎంఎస్ఎంఈ ఈడీసీ కరీంనగర్ మేనేజర్ దేవేందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అధికారులు రామ్మోహన్ రెడ్డి, దేవేందర్ డిగ్రీ స్టూడెంట్స్ కు ఎంటర్ ప్రెన్యూర్షిప్ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు లాభదాయకం అని తెలిపారు. "జాబ్ హెూల్డర్స్"గా కాకుండా "జాబ్ క్రియేటర్స్"గా అవతరించండి అని సూచించారు. సొంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి అవసరమైన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోండి అని తెలిపారు. "ఇండస్ట్రియల్ విజిట్స్"తో కొత్త ఆలోచనలను రేకెత్తించండి అని అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడానికి టి హబ్ అలాగే డబ్ల్యూఈ హబ్ వంటి సంస్థలు కళాశాలలతో కలిసి పనిచేస్తున్నాయి అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడం వలన ప్రభుత్వ రాయితీలు(సబ్సిడీలు), బ్యాంకు రుణాల గురించి అవగాహన లభిస్తుంది అనినాయకత్వ లక్షణాలు (లీడర్షిప్ స్కిల్స్ ), నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, లెక్చరర్లు డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ కిరణ్మయి, ఆంజనేయులు, నరేష్, కిరణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండగలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో గల బెరాకా చర్చి లో పాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీక్రిస్టమస్ వేడుకలలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రమేష్ పాస్టర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,మీ అందరి మధ్యలో కేక్ కట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.శాంతి,నీతి,ప్రేమ,దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని,చాలా పవిత్రమైన పండుగ అని.పండుగ ను చక్కటి వాతావరణం లో శాంతి యుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది.అదేవిదంగా క్రిస్మస్ పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు కలిపించాలని,ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది.ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో



పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లను చేయాలనీ పిఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.అన్ని మతాల వారి పండగలకు ప్రధాన్యతనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యానికి ప్రతీకగా ముందుకు వెళు న్నారని,క్రిస్టియన్ వారికీ క్రిస్టమస్ కానుకలు అందించడం జరుగుతుంది అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.క్రిస్మస్ సోదర సోదరిమనులకు కిస్టమస్ శుభకాంక్షలు తెలియచేస్తునని ,అర్హులైన ప్రతి పేద వారికీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుదేశ్ కుమార్,నిఖిల్,పాస్టర్లు,క్రైస్తవ సోదర,సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్


## గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేయాలి

**ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా, డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలం గరీబ్ పేట, రాఘవాపురం, సింగభూపాలెం, సర్వారం గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా విజయం సాధించి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారుఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతాయుతమైందని, గెలిచిన సర్పంచ్ ప్రజలందరిని కలుపుకుపోతూ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి,కిసాన్ కాంగ్రెస్ నాయకులు పైడా. రాజేంద్రప్రసాద్,మడిపల్లి. శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు అబీద్, కోటేష్,గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 4589 కేసుల పరిష్కారం- ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన క్యాలెండర్ కేసులు-383,డ్రంక్ అండ్ డ్రైవ్-3098,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు,ఈ-పెట్టి కేసులు-1117 తదితర కేసులు మొత్తం 4589 కేసులు పరిష్కృతం కాబడినయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది గత వారం రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీమార్గం రాజ మార్గమని,లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను,సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.లోక్ అదాలత్ ద్వారా ఇట్టి కేసుల పరిష్కారానికి ప్రతిభ చూపిన అధికారులు మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు తగిన రివార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో నమోదైన 71 సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించి, ఇట్టి కేసులలో నగదును కోల్పోయిన బాధితులకు 15,86,229/- రూపాయల నగదును కోర్టు ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోండి




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలో ఓంకార్ నగర్ లక్ష్మీ నగర్ కాలనీ సాయిబాబా మందిరం దగ్గర లో సోమవారం నూతన ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు నమోదు చేసుకోగలరని మనవి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర గౌడ్,మాణిక్యరావు,గుండె గణేష్ ముదిరాజ్,విజేందర్ సింగ్,నల్లూరి పట్టాభిరామ్,పారానంది నాగులు జాజి రావు,శీను,ప్రభాకర్,మహేష్,చోటురామ్,దుర్గ మహిళా నాయకురాలు మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కేసీఆర్ బయటకు వచ్చారు... జగన్ కూడా యాక్టివ్ అవుతారా ?


అదేంటో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ పోలికలు అంతా చూస్తూ ఉంటారు. విశ్లేషించుకుంటూంటారు. అక్కడ ఏమి జరిగినా ఏపీ వైపు చూస్తారు, అలాగే ఏపీలో ఏ విశేషం ఉన్నా తెలంగాణాలోనూ అది చర్చ అవుతుంది. ఇది అభివృద్ధి లోనే కాదు దైనందిన రాజకీయంలోనూ కనిపిస్తోంది. ఇక్కడ మరో ముచ్చట కూడా ఉంది. అదేంటి అంటే తెలంగాణాలో ఏపీలో అధికార పక్షాలు రెండూ సయోధ్యతో ఉంటే రెండు చోట్ల విపక్ష నేతలు ఇద్దరూ కూడా సన్నిహితంగా ఉండటం. రేవంత్ రెడ్డి చంద్రబాబుల మధ్య పార్టీలు వేరు అయినా ప్రాంతాలు రాజకీయాలు అవసరాలు వేరు అయినా ప్రత్యర్థులుగా ఉన్నా శత్రువులుగా మాత్రం రిలేషన్స్ అయితే లేవు. కలిసి కూర్చుని మాట్లాడుకునే అనుకూలత ఉంది. అదే విధంగా తెలంగాణాలో ప్రతిపక్ష నాయకుడు మాజీ సీఎం కేసీఆర్, అలాగే ఏపీ మాజీ సీఎం ప్రతిపక్ష నేత జగన్ ల మధ్య కూడా చాలా పోలికలు ఉన్నాయి. అందుకే కేసీఆర్ కదలికలను చూసిన వారు ఏపీలో జగన్ వైపు కూడా చూస్తారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాలలో ఇద్దరు పవర్ ఫుల్ ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. వారే కేసీఆర్ జగన్. ఈ ఇద్దరూ నీటిలో నిప్పులు పుట్టించగల సమర్థులు. అయితే ఈ ఇద్దరూ గత రెండేళ్ళుగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. కేసీఆర్ కేరాఫ్ ఎర్రవెల్లి ఫాం హౌస్ అయితే జగన్ కేరాఫ్ బెంగళూరు అన్నట్లుగా సాగింది. ఈ ఇద్దరూ ప్రజా క్షేత్రంలోకి పెద్దగా రావడం లేదు. కూడబలుక్కున్నట్లుగానే ఇద్దరూ తెర వెనక్కు వెళ్ళారు, అది వ్యూహాత్మకమైన మౌనమా లేక మరోటా అన్నది వారికే తెలియాలి. అయితే తన మౌనం వెనక వ్యూహం ఉందని తాజాగా ప్రెస్ మీట్ పెట్టి మరీ కేసీఆర్ కుండబద్దలు కొట్టారు. అంతే కాదు ఐ యాం ఆన్ దా ఫీల్డ్ నౌ అంటూ బిగ్ సౌండ్ చేశారు. ఇక నుంచి తాను ప్రజలకు అందుబాటులో ఉంటాను అని బలమైన సంకేతాలనే కేసీఆర్ ఇచ్చేశారు అన్న మాట.జగన్ మీదనే ఫోకస్ : ఈ నేపథ్యంలో కేసీఆర్ కి మంచి మిత్రుడుగా అంతా భావించే జగన్ మీద పొలిటికల్ గా ఫోకస్ పెరుగుతోంది. ఏపీలో అయితే జగన్ పెద్దగా ఫీల్డ్ లోకి రావడంలేదు, అక్కడ కేసీఆర్ అసెంబ్లీకి వెళ్ళడం లేదు, ఏపీలో జగన్ కూడా అసెంబ్లీకి బాయ్ కాట్ ని కట్నియూ చేస్తున్నారు. మరి కేసీఆర్ ప్రత్యక్ష పోరాటాలకు రెడీ అంటున్న వేళ జగన్ మార్క్ అజెండా ఏంటి ఆయన యాక్షన్ ప్లాన్ ఏంటి అన్న చర్చ కూడా సాగుతోంది. జగన్ సైతం జనంలోకి రావాలని అనుకుంటున్నారు అని చాలా కాలంగా వినిపిస్తున్న మాట. అయితే కేసీఆర్ తనకు అందివచ్చిన అవకాశాలను పుచ్చుకుని జనంలోకి వెళ్ళేందుకు రూట్ వేసుకుంటున్నారు. మరి ఏపీలో జగన్ కి రాజకీయ అనుకూల వాతావరణ సెట్ అయినట్లేనా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఏపీలో చూస్తే స్థానిక ఎన్నికలు ముందు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో కూటమి వర్సెస్ వైసీపీ అన్నట్లుగానే సీన్ ఉంటుంది. మరి మూడు పార్టీల కూటమిని ఎదిరించి వైసీపీ తన ఉనికిని బలంగా చాటుకోవాలంటే జగన్ కూడా ఇప్పటి నుంచే ఫుల్ యాక్టివ్ కావాలని అంటున్నారు. అయితే వైసీపీలో జరుగుతున్న చర్చ మేరకు కొత్త ఏడాది అంటే 2026 నుంచి జగన్ జనంలోకి వస్తారు అని అంటున్నారు. కేసీఆర్ అయితే నీటి సెంటిమెంట్ తో పల్లెల్లోకి చొచ్చుకుని పోవాలని చూస్తున్నారు మరి జగన్ కి అలాంటి సెంటిమెంట్ అస్త్రం ఏదైనా ఉందా అన్నది కూడా చూస్తున్నారు. రాజకీయాలు సజావుగా విపక్షంలో ఉన్నపుడు సాగాలీ అంటే బలమైన అస్త్రాలు ఉండాలి. ఏపీలో కూటమి చాలా జాగ్రత్తగానే వ్యవహరిస్తోంది. మరి జనాన్ని తట్టిలేపే పవర్ ఫుల్ ఇష్యూ వైసీపీకి ఏదైనా ఉందా అన్నదే చర్చ. అలాంటి ఇష్యూతో వైసీపీ అధినేత జగన్ ఫీల్డ్ లోకి వస్తేనే ఆయన ఇమేజ్ తో పాటు వైసీపీ గ్రాఫ్ కూడా ఒక్కసారిగా పెరుగుతుందని అంటున్నారు. మరి ఇప్పటికైతే వైసీపీలో అంతర్మథనం సాగుతోంది. ఆ అవుట్ కం ఏమిటి అన్నది చూస్తేనే కనుక జగన్ ఐ యాం ఆన్ ద ఫీల్డ్ నౌ అన్న స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది అని అంటున్నారు. సో ఇపుడు అందరి ఫోకస్ జగన్ మీదనే అన్నది నిజం.

## కార్పొరేషన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్పొరేషన్ సిబ్బంది. సోమవారం ఉదయం కమిషనర్ ధ్యానచంద్ర కేక్ కట్ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు అందరు ఒకటే కుటుంబంగా భావించి పని చేస్తూ తమ విధుల్లో కట్టుబడి ఉంటేనే మన నగరం అభివృద్ధి చెందుతుందని, విజయవాడ నగరపాలక సంస్థ అందరి సహకారాలతో మరింత పురోగతి సాధించేలా అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, సెక్రటరీ సెల్ సూపరిండెంట్ సబిత మరియు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు జొన్న విత్తనాలను విత్తన శుద్ధి చేయాలి



**చేజర్ల డిసెంబర్ 22 (వార్తాప్రభ)** చేజెర్ల మండలంలోని నెర్నూరు గ్రామంలోని ఎన్ ఎఫ్ ఎస్ ఎమ్ క్లస్టర్ డెమోస్ ను జొన్న పంటలో చేజర్ల మండల వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి రైతు జొన్న విత్తనాలను రైజోబియం ద్వారా విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలని మండల వ్యవసాయ అధికారి హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమలో నెర్నూరు గ్రామ రైతులతోపాటు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి చీర వెనుకా నేత కార్మికుడి ఆత్మ నివేదన వుంటుంది!

- ప్రపంచ చీరల దినోత్సవం కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి
- ప్రగడ కోటయ్య, రవ్వా శ్రీహరి పేరిట అవార్డుల ప్రదానం
- ఆచార్య రవ్వా శ్రీహరి సాహితీ పురస్కారం అందుకున్న మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ
- ఆకట్టుకున్న చీరలపై గానం చేసిన కవయిత్రుల కవితాగానం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చీరలకు ఆత్మ వుంటుందని, ప్రతి చీర వెనుకా ఒక నేత కార్మికుడి ఆత్మనివేదన వుంటుందని విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ చీరల దినోత్సవం సందర్భంగా స్థానిక బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అఖిల భారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమం, కవి సమ్మేళనం, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తుమ్మా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ– చేనేతల జీవితాల్లో వెలుగులు నింపడానికి నేత వస్త్రాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు.. సుప్రసిద్ధ రచయిత, ఓయస్డీ టు జనసేన చీఫ్ విప్ డాక్టర్ యం.ప్రభాకర్ మాట్లాడుతూ – తెలుగు–హిందీ ఉభయభాషల్లోనూ విలువైన గ్రంథాలను రాసిన ఉభయ భాషా ప్రవీణుడు రవ్వా శ్రీహరి తెలుగును వెలిగించిన మహామహోపాధ్యాడని అన్నారు. ప్రగడ కోటయ్య, రవ్వా శ్రీహరి వంటి చేనేత వర్గ మహనీయుల్ని గుర్తు చేసుకుంటూ వారి పేరుతో అవార్డులు ఇవ్వడం ఎంతో శుభపరిణామమన్నారు. తితిదే ట్రస్టు బోర్డు మెంబర్ శ్రీమతి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ– అఖిల భారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ప్రపంచ చీరల దినోత్సవం జరపడం, చేనేత మహనీయుల పేరుతో అవార్డులు ఇవ్వటం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్సెన్స్ అవార్డును ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, జామ్దాని పట్టుచీరల నిర్మాత లొల్లా వీర వెంకట సత్యనారాయణలకు, ఆచార్య రవ్వా శ్రీహరి సాహితీ పురస్కారాన్ని మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకట రమణ,రాష్ట్ర పద్మశాలి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వావిలాల సరళాదేవి, ఆధ్యాత్మిక రచయిత ఉపేంద్రగుప్తా, అగ్రికల్చర్ మాజీ ఏడీ జె.ఎన్.వి.ప్రసాద్, గోలి భాస్కరరావు, దివి మురళీ కృష్ణ నీలి కనకదుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అఖిలభారత పద్మశాలీయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ పర్యవేక్షించారు. తొలుత జరిగిన మహిళా కవి సమ్మేళనంలో పలువురు కవయిత్రులు తమ స్వీయ కవితాగానం చేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికుల్ని అలరించాయి.

# 100 ఏళ్ల సీపీఐ ప్రస్థానంలో అమరులైన పోరాట యోధులే స్ఫూర్తి ప్రదాతలు!

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో ఎందరో త్యాగాలు మహానుభావులు చేసిన త్యాగాలు ఇమిడి ఉన్నాయి అని సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి దోనెపూడి శంకర్ అన్నారు. సీపీఐ నగర సమితి సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ గునుపూడి సింహాచలం ఇటీవల మరణించగా ఆయన సంతాప సభ స్థానిక 38 వ డివిజన్ కార్యదర్శి కంచర్ల నాగేశ్వరరావు అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సంతాప సభకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న పార్టీ జిల్లా మరియు నగర కార్యదర్శులు శంకర్, కోటేశ్వరరావులు తొలుత సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాశంకర్ మాట్లాడుతూ విజయవాడ నగరం ముఖ్యంగా గట్టు వెనుక ప్రాంతంలో సీపీఐ పార్టీ పటిష్టతకు సింహాచలం చేసిన సేవలను కొనియాడారు. ఆనాడు సంఘవిద్రోహ శక్తుల ఆగడాలు పెరిగిన సందర్భంలో నగర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తమ్మిన పోతరాజు స్ఫూర్తితో అడిమాని బ్రహ్మయ్య నాయకత్వంలో యువజన సమాఖ్య లో చేరి అనేక యువజన,ప్రజా పోరాటాలలో ఎంతో చురుకైన పాత్ర పోషించడం జరిగింది అని తదనంతరం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసి గట్టు వెనుక ప్రాంతంలో వారికి సుస్థిర స్థానం కల్పించడంలో ఆయన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగర కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన సింహాచలం పార్టీ ఈ వంద సంవత్సరాల వేడుకల వేళ మన మధ్య లేకపోవడం నగర పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి తుదివరకు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేసిన మహానువవుడని, ప్రతి కార్యకర్త నేడు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సింహాచలం




వంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకొని బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆర్.పిచ్చయ్య, ఎస్. కె.నజీర్, దోనెపూడి సూరిబాబు, శర్మ తదితరులు విప్లవ గీతాల ద్వారా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గ భవాని సింహాచలం తో తనకున్న అనుబంధని,ప్రజా ఉద్యమాలలో వారి ప్రయాణాన్ని తలచుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు,నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప,పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య స్థానిక డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు,

# బాషి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**పేదలకు చీరల పంపిణి, అన్న దానం కార్యక్రమంలో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాస్**






**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 54 డివిజన్లో వైసిపి నాయకులు షేక్ హసన్ భాషా (భాషి ) ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పంజా సెంటర్ సమీపంలోని బాషి హలీమ్ సెంటర్ ఏరియాలో జరిగిన జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో వైసిపి పశ్చిమ ఇన్చార్జి వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా పేద మహిళలకు చీరలు పంపిణి జరిగింది. అనంతరం పేదలకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పండగ వాతావరణంలో జరుగుతున్నాయని చెప్పారు. పశ్చిమంలో పార్టీ శ్రేణులు రక్తదాన శిబిరాలు, వస్త్రాల పంపిణీ, అన్న వితరణ కార్యక్రమాలను వేడుకగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. కూటమినేతల మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధి లేక నష్ట పోయామని ప్రజలు పేర్కొంటున్నారన్నారు. పశ్చిమ శాసనసభ్యులు విషయానికొస్తే సమీక్షలు సమావేశాలు తప్ప నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో కొత్త పించన్లు కరువయ్యాయని ఉన్న ఫించన్లలో ఐదు లక్షలు తగ్గించారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు జగన్ ను మరల ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమానికి హాజరైన మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళా సాధికారత దిగజారిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో కరోనా టైం లో కూడా రాష్ట్ర అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి, కూటమి ప్రభుత్వ పరిపాలన మధ్య భేదాన్ని గమనించారని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి మైనారిటీ నేత షేక్ హసన్ భాషా (బాషీ) మాట్లాడుతూ వాడవాడలా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున పేద మహిళలకు చీరలు పంపిణీ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఇక కూటమి ప్రభుత్వం 330 కోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేసిందని ఆరోపణ చేశారు.చంద్రబాబు పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు పాల్పడటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

***పోలియో ఆదివారంలో మిస్సయిన వారికి ఇంటికే వచ్చి పోలియో చుక్కలు వేస్తారు***

***విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి***



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ పోలియో ఆదివారం కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 46వ డివిజన్ కేఎల్ రావు నగర్ లో పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పోలియో వ్యాధి శాశ్వతంగా నిర్మూలించేందుకు 5 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లల తల్లితండ్రులందరూ తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని, ఆదివారం ఒకవేళ పోలియో చుక్కలను వేయించ లేకపోతే సోమవారం , మంగళవారం ప్రతి ఇంటికి వచ్చి ఏఎన్ఎంలు చిన్నపిల్లలు ఉన్నారా లేదా అంటూ అడిగి వారికి పోలియో చుక్కలు వేస్తారని, వారికి సహకరించి పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు.

# డిసెంబర్ 26 న సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేయండి.

**50వ డివిజన్ పార్టీ సభ్యులు సమావేశంలో నగర కార్యదర్శి జి కోటేశ్వరావు పిలుపు**




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టనున్న డిసెంబర్ 26వ తేదీన సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం 50 వ డివిజన్ పార్టీ సభ్యులు సమావేశం గొల్లపాలెం గట్టు వద్ద జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీ కోటేశ్వరావు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో పోరాటాలు, మరెన్నో ఉద్యమాలు ఉన్నాయని, కోట్లాదిమంది హక్కుల సాధన కోసం పోరాటాలు సాగించిందని అన్నారు. 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన గాంధీనగర్ జింఖానా గ్రౌండ్స్ నుండి లెనిన్ సెంటర్ వరకు ప్రదర్శన అనంతరం లెనిన్ పార్కులో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడిపైడియ్య మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు.కార్యక్రమానికి నాయకులు పిట్టా అప్పారావు అధ్యక్షత వహించగా డివిజన్ కార్యదర్శి మోక దుర్గారావు పాల్గొన్నారు.

# పశ్చిమ వైసిపి కార్యాలయంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయం లో సోమవారం వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ రవి కుమార్, సతీష్, మరియా దాస్ లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రభువు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ కి ముందు పశ్చిమ కార్యాలయంలో బూదాల శ్రీను ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యేసు ప్రభువు అశీసులు ప్రజలందరి పై జగన్ మోహన్ రెడ్డి కుటుంబ పై ఉండాలని రాష్ట్ర ప్రజలందరికి మంచి జరగాలని అందరూ అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల, 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు

# దోమల సమస్యను నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

**విజయవాడ పశ్చిమడిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల సమస్యను నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఈట్ స్ట్రీట్, ఎంజీ రోడ్, డివి మేనర్ రోడ్, లబ్బీపేట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగాకమిషనర్ మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యను నిర్మూలించాలని, అందుకు అనుగుణంగా విస్తృతమైన చర్యలు చేపట్టాలని ఆంటీ లార్వే ఆపరేషన్లు ప్రతినిత్యం జరుగుతుండాలని, ప్రతి ఫ్రైడే ఖచ్చితంగా డ్రై డే కార్యక్రమాలు ప్రతి వార్డ్ లో నిర్వహించి ప్రజలకు వారి ఇంట్లో ఉన్న నీటి నిల్వలను లేకుండా ప్రతి వారం చూసుకునేటట్టు అవగాహన కల్పించాలని, ఎప్పటికప్పుడు సైడ్ డ్రైన్లు శుభ్రపరుస్తూ నగరంలో నీటి నిల్వలు ఎక్కడా లేకుండా చూసుకోవాలని తద్వారా దోమల ఉత్పత్తికి ఎటువంటి ఆస్కారం ఉండదని. ఖాళీ స్థలాలలో నీరు నిల్వ లేకుండా సంబంధించిన యజమానులకు నోటీసులు పంపించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, నగరంలో దోమల సమస్యలను పరిష్కరించాలని, ప్రజల ఆరోగ్యమే ప్రథమ ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కే. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రానికి మణిహారంగా అమరావతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ రానుంది : ఎంపీ కేశినేని శివనాథ్

● 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలు ప్రారంభం ● క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ● ముగింపు వేడుకలకు హాజరు కానున్న సీఎం చంద్రబాబు నాయుడు ● శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, స్టార్ షట్లర్ పీవీ సింధు హాజరు ● ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె కు స్వాగతం పలికిన ఏపీ బ్యాడ్మింటన్ సంఘం సెక్రటరీ డాక్టర్ పి.అంకమ్మ చౌదరి







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి మణిహారంగా అమరావతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ రానుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో యోనెక్స్- సన్ రైజ్ 78వ జాతీయ అంతర్ రాష్ట్ర, 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 22 నుంచి 28 వరకు జరిగే పోటీలను ఎంపీ కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేష్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్,శాఫ్ చైర్మన్ అనిమిని రవినాయుడు, స్టార్ షట్లర్ పివి సింధు పాల్గొన్నారు. వీరంతా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ శాప్ ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించేందుకు కృషి జరుగుతుందన్నారు. నేషనల్ గేమ్స్ కూడా శాప్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి రావాలని ఆకాంక్షించారు. నగరానికి 78వ జాతీయ అంతర్ రాష్ట్ర, 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలు తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ సంఘానికి, సెక్రటరీ డాక్టర్ పి.అంకమ్మ చౌదరి కి ధన్యవాదాలు తెలిపారు. అతి తక్కువ సమయంలో ఈ పోటీలు నిర్వహించేందుకు స్టేడియంలో అన్ని ఏర్పాట్లు కల్పించిన మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు కమిటీ వారిని అభినందించారు. ఈ ముగింపు వేడుకలకు సీఎం చంద్రబాబు నాయుడు రావటానికి సమ్మతించారని తెలిపారు. రాబోయే రోజుల్లో అమరావతిలో నిర్మించనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీ లో క్రీడాకారులతో పాటు క్రీడలకు సంబంధించిన అనుబంధ విభాగాల సిబ్బంది కోసం శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. దేశానికి స్పోర్ట్స్ కోచ్ లను తయారు చేసే రాష్ట్రంగా ఏపీ తయారవుతుందన్నారు. ఇక శాప్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణ పనులు జరగబోతున్నాయని, తిరుపతిలో కూడా స్టేడియంకు స్థలం కేటాయించటం జరిగిందని తెలిపారు. . రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సిటీలో క్రీడాకారులను తయారు చేసే విధంగా మినీ హబ్ లను తయారు చేసేందుకు శాప్ కృషి చేయాలని సూచించారు. పోటీలో పాల్గొనేందుకు విచ్చేసిన క్రీడాకారులు విజయవాడ అతిథ్యాన్ని స్వీకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఏపీ రాజధాని అమరావతిలో భాగమైన విజయవాడలో ఈ పోటీలు నిర్వహించటంతో నగరం మరింత వైబ్రెంట్ గా మారిందన్నారు. హైదరాబాద్ లో స్పోర్ట్స్ విలేజ్ నిర్మించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. శాప్ ఆధ్వర్యంలో జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలు జరగటం ఎంతో ఆనందంగా వుందన్నారు. శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల తర్వాత సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతున్నాయన్నారు.సీఎం చంద్రబాబు నాయకుడు బ్యాడ్మింటన్ గేమ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. గత ప్రభుత్వం క్రీడల పట్ల నిర్లక్ష్యం వహించటమే కాదు నిర్లక్ష్యం వహించిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉత్తమ క్రీడా పాలసీని రాష్ట్రంలో అమలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఎమ్.డి ఎస్.భరణి, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎమ్.ద్వారకానాథ్ , సెక్రటరీ డాక్టర్ పి. అంకమ్మ చౌదరి , మాజీ మేయర్ కోనేరు శ్రీదర్ , శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, లతో పాటు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన.



**మచిలీపట్నం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఎల్ఏ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు నాయకత్వంలో విజయవంతంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దుర్గా ప్రసాద్ గారు, డీసీఈబీ సెక్రటరీ విజయ్ ,గరికపాటి గోపీచందు , ఎల్ఏ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుకె. శ్రీరామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, విద్యార్థుల జీవితంలో వైజ్ఞానిక ద ృక్పథం గణిత విజ్ఞానం అత్యంత కీలకమని తెలిపారు. శాస్త్రీయ ఆలోచన విద్యార్థుల్లో తార్కిక శక్తిని, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులలో స ృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు పరిశోధనా ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే, ప్రపంచ స్థాయిలో ఉన్న మల్టీనేషనల్ కంపెనీలలో సీఈఓలుగా పనిచేస్తున్న భారతీయులను ఆదర్శంగా తీసుకొని, ఉన్నత లక్ష్యాలను సాధించాలంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రదర్శనలో పాఠశాలలో మొత్తం 196 వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా స్థాయిలోని ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించారు.

## ముస్తాబు కార్యక్రమం ద్వారా ఆరోగ్య సమాజాన్ని స్థాపించాలి.



**మచిలీపట్నం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"మస్తాబు" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్య సమాజాన్ని స్థాపించాలని జిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే. బాలాజీ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అమలుపరుస్తున్న "మస్తాబు " కార్యక్రమానికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ, కృష్ణా జిల్లా వారు రూపొందించిన ప్రచార చిత్రాలను కలెక్టర్ సోమవారం ఉదయం పిజిఆర్ఎస్ హాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ముస్తాబు" కార్యక్రమం ఆరోగ్యం, ఆహ్లాదం, క్రమశిక్షణ, అలవర్చుకోవడానికి దోహదం చేస్తుందని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటుగా చేసుకోవడానికి రూపొందించిన కార్యక్రమాన్ని అన్ని విద్యాసంస్థల్లో సమగ్రంగా నిర్వహించాల్సిందిగా కోరారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీ యం. ఫణి ధూర్జటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. నవీన్, ఐఏఎస్, డిఆర్ఓ చంద్రశేఖర్ రావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కార తీరు నాణ్యతగా ఉండాలి

***విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర***

***పీజీఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు స్వీకరణ***




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి.. శాస్వితంగా పరిష్కారాన్ని వేగవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వినతులను పరిష్కరించాలని సూచించారు. సమస్యలపై వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారమైన సమస్యలతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఎట్టిపరిస్థితిల్లో అర్జీలు పునరావృతం కారాదని స్పష్టం చేశారు. అనంతరం వార్డు సచివాలయ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో పలుచోట్ల కేబుల్ వైర్లు క్రిందకి వ్రేలాడుతూ ప్రమాదకరంగా మారాయని, వాహనదారులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సంబంధిత కేబుల్ యజమానులతో సరిచేయించాలని సూచించారు. అలాగే భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లపై ఉంచకుండా యజమానులతో మాట్లాడాలన్నారు. నగర ప్రజలు తమ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 26 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో పట్టణ ప్రణాళిక 11, ఇంజినీరింగ్ 5, రెవెన్యూ 4, ఎస్టేట్ 4 మరియు హార్టికల్చర్ 2.పిర్యాదు లున్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు , డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డి.ఎఫ్.ఓ మాల్యాద్రి, ఎకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, పర్యవేక్షణ ఇంజనీర్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి విఏఎస్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్



**మచిలీపట్నం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం లోని సంచార జాతుల వారికి నిత్యవసర వస్తువులను సోమవారం బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ పంపిణీ చేశారు. మాచవరం ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 50 మంది సంచార జాతులు వారికి రగ్గులు, నిత్యవసర వస్తువులను బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ పంపిణీ చేశారు. రానున్న పండగల ద ృష్ట్యా పలు ప్రాంతాలలో సంచరించే కుటుంబాలకు ఉపయోగపడే ఉపకరణాలను అందించారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో మిగిలిన సేవా సంస్థలు కూడా వీరిపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని కోరారు. సంచార జాతుల పిల్లలో చదువును ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి వీరిలో మెరుగైన జీవన విధానం కొనసాగించేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, సూరత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్రేస్ మినిస్ట్రీస్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** మనుషులు అందరూ ఒకటే ప్రభువుకు పేద, ధనిక తేడా లేదని నిరూపించారు గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ ఎలీషా. కేతనకొండ గ్రేస్ చర్చి లో సోమవారం యాచకుల మధ్య సెమి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం , కొండపల్లి, కంచికచర్ల ,విజయవాడ పరిధిలో బస్టాండ్ లో రోడ్ల మీద సంచరిస్తున్న సుమారు 20 మంది యాచకులను గుర్తించి వాహనాలను , చర్చి దగ్గరికి తీసుకు వచ్చారు. వారికి తలనీలాలు,స్నానము చేయించి కొత్త బట్టలు వేశారు. యాచకుల చేతులమీదుగా క్రిస్మస్ కేక్ కట్ చేయించి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం క్రీస్తు జననం గురించి వారికి తెలియపరచారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ యం ఎలీషా స్వయంగా వారికి క్రిస్మస్ కేక్ తినిపించారు. పాస్టర్ ఎలీషా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గ్రామస్తులు సంఘ పెద్దలు నాయకులు అభినందించారు. క్రిస్టమస్ సందర్భముగా యాచకులకు సేవ చేయటం ధన్యత గా భావించారు . వారికి దుప్పట్లు, టోపీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సుమలత,పెద్దలు యోహాను, రవి,నాగరాజు, రమేష్ ,రాకేష్, దాని, యెహోషువ సంఘస్తులు పాల్గొన్నారు.

# రూ. కోటి 54 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

***ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం***

***3 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి శంకుస్థాపన,***

***రైతు సేవా కేంద్రం, సిసి రోడ్డు ప్రారంభించిన మంత్రి సుభాష్***





**గంగవరం,డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం మండలం అన్నయ్య పేటలో, కె గంగవరం మండలంలోని గంగవరం, ఎర్ర పోతవరం గ్రామాలలో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి మంత్రి సుభాష్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత పరీక్షలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఒక్కో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి రూ. 36 లక్షలు చొప్పున ప్రభుత్వ నిధులు కేటాయించిందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నిధులు నూతన ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.

**రైతు సేవా కేంద్రం, సీసీ రోడ్డు ప్రారంభించిన మంత్రి సుభాష్** కె గంగవరం మండలం కూళ్ల గ్రామంలో నూతనంగా రూ. 28.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని , రూ. 18. లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు మంత్రి సుభాష్ ప్రారంభించారు. సోమవారం ఒక్కరోజే రామచంద్రపురం నియోజవర్గంలో మొత్తం ఒక కోటి 54 లక్షల విలువైన పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. దీంతో కే గంగవరం మండలం ప్రజలు, కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాస్, ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, పంచాయతీ రాజ్ కే శ్రీనివాసరావు,ఏ ఈ యేసు రత్నం, వ్యవసాయ శాఖ అధికారులు మణిదీప్ కుందూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్, వైద్య శాఖ అధికారులు, రైతు అధ్యక్షుడు శివప్రసాద్ , సిర్రా రాజకుమార్, నామాని సత్యనారాయణ, సర్పంచ్ పిల్లి రాంబాబు, రవ్వా భూషణం, సాపిరెడ్డి దొరబాబు, బొండా వెంకన్న, శివ, దున్న అన్నవరం, నాగేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఫౌండేషన్ హాస్టల్‌కు సీలింగ్ ఫ్యాన్లు వితరణ




**మచిలీపట్నం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైని హైస్కూల్ మెయిన్ క్యాంపస్ బాయ్స్ హాస్టల్ లో చిరంజీవులు చంద్రజ్ చౌదరి, రాజ్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు కన్నెగంటి అనిల్ కుమార్ ,వందన సహకారంతోరూ.10,000/- విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లను హాస్టల్ వార్డెన్ అశోక్ కి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణుకుమార్, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సభ్యులు అనిల్, ఎమ్మెస్ఎన్వి ప్రసాద్, మాణిక్యాలరావు, నిరంజన్ రావు, సుధీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) కు ఉరుసు మహోత్సవ ఆహ్వానం

***ఇస్లాం సంప్రదాయ ప్రకారం సన్మానించి ఆహ్వానం అందజేసిన ఉరుసు కమిటీ సభ్యులు***



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):**ఈ నెల 29 30 31 తేదీలలో జరిగే కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవ ఆహ్వానాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కు అందజేశారు ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులు. ఉరుసు కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో ఎంపీ ను ఇస్లాం సంప్రదాయ ప్రకారం సత్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కేసినేని శివనాథ్ మాట్లాడుతూ హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మహ్మద్ ఫైజాన్, కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, ఇబ్రహీంపట్నం మండల టిడిపి మైనార్టీ అధ్యక్షులు షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

***ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి***

***జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ***




**విజయవాడ, డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని.. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. డీఆర్ డీఏ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్ ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ వనరులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార సామగ్రిని పరిశీలించారు. వివిధ మహిళా సంఘాలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసి, ఉత్పత్తి చేసిన ఉత్పత్తుల స్టాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో.. వాటిని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం అంతకంటే ఎక్కువ ప్రధానమని.. ఈ విషయంలో అధికారాలు చేయూత అందిస్తారని.. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ పరంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

## నిమ్రా విద్యాసంస్థలు ఘనంగా ఫౌండర్స్ డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక నిమ్రా విద్యాసంస్థలలో ఫౌండర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్రా విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ విజారత్ రసూల్ ఖాన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న ఫౌండర్స్ డే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న సంకల్పంతో నిమ్రా విద్యాసంస్థలను స్థాపించినట్లు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసారు. విద్యాసంస్థల్లో చదువు మరియు ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ గులాం గౌస్, ప్రిన్సిపల్ డాక్టర్ అక్బర్ ఖాన్, డాక్టర్ అబ్దుల్ బాజీ, డాక్టర్ అసదుల్లా ఖాన్, షరీఫ్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు...



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 22(వార్త ప్రభ)** భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు స్థానిక తపోవన్ విద్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 100కు పైగా ప్రాజెక్టులు తయారు చేయగా వాటిని విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి పిల్లలను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడపు శేషగిరిరావు మాట్లాడుతూ, రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులో జన్మించాడని, 20వ శతాబ్దపు అత్యుత్తమ గణిత శాస్త్రవేత్తగా శ్రీనివాస రామానుజన్ గుర్తించబడ్డారన్నారు. ఈయన భారతీయ గణిత శాస్త్రవేత్త అని, స్వతంత్రంగా గాస్, కుమ్మెర్ మరియు హైపర్ రేఖ గణిత సిరీస్ లను కనుగొన్నాడని అన్నారు. అంతేగాక ఈయన సంఖ్య సిద్ధాంతం మీద ప్రసిద్ధ రచనలు చేశారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట విద్యాలయం ప్రిన్సిపాల్ మరియు కస్పాండెంట్ మందడపు సుధీర్ పాల్గొని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను తిలకించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# ఠాగూర్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు



**అనుమసముద్రంపేట డిసెంబర్ 22 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె దొరస్వామి రెడ్డి ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు గణితముపై ఆబ్జెక్టివ్ ఎగ్జామ్ నిర్వహించి మొదటి మూడు స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకుమొదటి ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థులను రెండు గ్రూపులుగా చేసి రామానుజన్ టీం మరియు శకుంతలా దేవి టీం లతో క్విజ్ కాంపిటీషన్ ఆరు రౌండ్లు నిర్వహించి గెలిచిన టీంకు బహుమతి ప్రధానం చేశారు. అలాగే హై స్కూల్ విద్యార్థులు గణితముపై రంగవల్లులు వేసి శ్రీనివాస రామానుజన్ గణితముకు చేసిన మ్యాజిక్స్ ను రంగవల్లులతో తీర్చిదిద్దారు రంగవల్లులు వేసిన ప్రతి ఒక్క విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ యొక్క జీవిత చరిత్రను మరియు వారు గణితమునకు చేసిన సేవలను పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లుంబిని లో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు



**చేజర్ల డిసెంబర్ 22 (వార్తాప్రభ)** చేజర్లలో ఉన్న ప్రైవేటు పాఠశాల అయిన లుంబిని విద్యాలయం నందు సోమవారం ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు పాఠశాల యజమాన్యం నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానూజన్ జన్మదినం సందర్భంగా విద్యార్థులను అతనికి ఇష్టమైన సంఖ్య 1729 ఆకారంలో కూర్చోపెట్టి రామానూజన్ ఫోటో కి పూలతో అలంకరించారు. అనంతరం లుంబిని విద్యాలయం విద్యార్థులు వారి గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గణితంలో మేధాశక్తి కలిగిన మహా గొప్ప వ్యక్తి రామానుజన్ అని విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేయడం జరిగినది.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు



**చేజర్ల డిసెంబర్ 22 (వార్తాప్రభ)** శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా బిల్లుపాడు పాఠశాలలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి డిసి మస్తానయ్య హాజరయ్యారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి రామానుజన్ గొప్పతనం గురించి పిల్లలకి వివరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.కొండారెడ్డి పిల్లలకు గణితం మీద క్విజ్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే విద్యార్థులు గణితం మీద టీఎల్ఎం తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుబ్బయ్య రవిబాబు హమీద్ రాజ్ కుమార్ బాలసుబ్రమణ్యం వెంకట రమణమ్మ జ్యోతి లావణ్య వెంకటస్వామి పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టులకి సంక్షేమ పథకాల విషయంలో అండగా నిలుస్తాం.

టియుడబ్ల్యూజే నాయకుల ప్రకటన






**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర,ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సగరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు,మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అండదండలతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో చందానగర్ లో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం 1 ఎకరా స్థలాన్ని కేటాయించిందని అన్నారు. సదరు స్థలంలో జర్నలిస్టులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టియుడబ్ల్యూజే,ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా ఈ స్థలం పక్కనే ఉన్న మరో ఎకరా స్థలం మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామని,ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన ఘనత తమదని ఎక్కడా లేని విధంగా అక్రిడేషన్ కార్డులను పెంచి వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కాలపరిమితి ముగిసి 20 నెలలు గడుస్తున్నా రెన్యువల్ చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్,టెంజు కార్యవర్గ సభ్యులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం

గ్రామాల్లో కొలువుతీరిన నూతన సర్పంచులు
అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారాలు
ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు
తెలియజేసిన నూతన సర్పంచులు






**దంతాలపల్లి డిసెంబర్ 22 (వార్తా ప్రభ)** మండలం లో నూతనంగా గెలిచిన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా జరిగింది భారీ ఎత్తున ప్రజలు ర్యాలీగా గ్రామపంచాయతీలకు బయలుదేరి వెళ్లి టపాసులు పేలుస్తూ డిజె సౌండ్ లతో ఆనందోత్సవాల నడుమ ప్రమాణ స్వీకార మహోత్సవాలు జరిగాయి పలువురు సర్పంచులు మాట్లాడుతూ మమ్ముల ఆశీర్వదించిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు దంతాలపల్లి పొన్నోటి బాలాజీ, దాట్ల సర్పంచులు కొమ్మినేని మంజుల రవీందర్ పెద్ద ముప్పారం కందిమల్ల భరత్ బాబు,కుమ్మరి కుంట్ల కారు పోతుల సాయి దుర్గ అనిల్ గున్నేపల్లి ప్రణవి ఉమేష్ రెడ్డి, రామాంజపురం అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి, బీరిశెట్టి గూడెం జెట్టి మహేశ్వరి ఆజాద్ చంద్రశేఖర్,తూర్పు తండా పొట్య నాయక్ నాయక్, రేపోని బేతమల్ల జయరాజు,వేములపల్లి గుమ్మడవెల్లి రవి, బొడ్లాడా బొడ్డుపల్లి వెంకన్న, దొనకొండ శ్రావణి సురేష్, దుబ్బ తండా మంగీలాల్, రామవరం సుమలత, ఆగ పేట కొత్త యాకయ్య, నిదానపురం గ్రామాల్లో భారీ ఎత్తున ఆనందోత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన ప్రజల కు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ప్రమాణస్వీకారంలో ఉన్న విధంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రెవెన్యూ వ్యవస్థను విధ్వంసం చేసిన జగన్ రెడ్డి....

● కేంద్రంతో జగన్ సొమ్ముతో జగన్ సోకులు... ● రీ- సర్వే పేరుతో జగన్ ఫోటో పిచ్చి.... ● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ .... ● ప్రజల ఆస్తులపై జగన్ రెడ్డి నల్ల చట్టం...● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ .....



**అమరావతి డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో పబ్లిసిటీ పిచ్చికి, ప్రచార యావకి రెవెన్యూ వ్యవస్థను వాడుకొని అస్థవ్యస్థం చేసిన జగన్ రెడ్డి నేడు భూ సంస్కరణలు తెచ్చా, రిజిస్ట్రేషన్లు పెంచానంటూ కల్లబొల్లి కథనాలు వల్లిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డాడు. అమరావతి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం టీడీపీ ప్రభుత్వ హయాంలో తెచ్చిన సాంకేతికతతోనే రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతుంటే, అందుకు నేనే కారణం అంటూ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నాడని. కంప్యూటరీకరణకు పునాదులు వేసిన వాడికి మళ్లీ సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు రాస్తూ జగన్ రెడ్డి మరింత దిగజారిపోతున్నాడని ఆయన విమర్శించారు టెక్నాలజీపై జగన్ రెడ్డి 'కాపీ–పేస్ట్' ప్రచారం అసలు వాస్తవాలని 1999లోనే విజన్ 2020లో భాగంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సి ఆర్ డి ఏ (%జూా=ణ%) వ్యవస్థను తీసుకొచ్చి, రిజిస్ట్రేషన్ శాఖను దేశంలోనే మొట్టమొదటిగా కంప్యూటరీకరణ చేశారని. నేడు సులభంగా రిజిస్ట్రేషన్లు చేసుకోగలుగుతున్నామని ఆయన తెలిపారు. ఉన్న పాత సాఫ్ట్వేర్ ను జగన్ మార్చి, ఆ విండోపై తన బొమ్మ వేసుకుని "నేనే కనిపెట్టాను" అని బీరాలు పలకడం కేవలం జగన్ రెడ్డికే సాధ్యమైందని ఆయన విమర్శించారు. నేషనల్ జనరిక్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సిస్టం పేరుతో ఒకే రకమైన రిజిస్ట్రేషన్ సాఫ్ట్వేరు అన్ని రాష్ట్రాలకు ఇస్తోందని. కేంద్రం ఇచ్చిన సాఫ్ట్వేర్ కు తన పేరు పెట్టుకోవడం జగన్ రెడ్డికి అలవాటైన విద్యార్థి ఆయన విమర్శించారు చంద్రబాబు హయాంలో రిజిస్ట్రేషన్లు ఒక పద్ధతి ప్రకారం జరిగితే. జగన్ హయాంలో "నిమిషాల్లో రిజిస్ట్రేషన్" అనే స్లోగన్తో రిజిస్ట్రార్లు అధికారాలను తగ్గించి, డేటా భద్రతను పణంగా పెట్టారని ఆయన విమర్శించారు రిజిస్ట్రేషన్లు వేగంగా చేస్తున్నాయని చెబుతూనే జగన్ ఐదేళ్లలో గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలను, స్టాంప్ డ్యూటీని అనేక సార్లు పెంచి ప్రజలను పీడించాడని రిజిస్ట్రేషన్ టెక్నాలజీ నాదే అని చెప్పుకోవడం చూస్తే. ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డే అన్నట్టుందని ఆయన విమర్శించారు. కేంద్రం సొమ్ముతో జగన్ సోకులకు దేశవ్యాప్తంగా భూ రికార్డులను ఆధునికరించడానికి కేంద్రం డిఐఎల్ఆర్ఎంపీ తెచ్చిందని. దీనికి కేంద్రమే వందల కోట్లు ఖర్చు చేస్తుందని. కానీ ఈ డిజిటలైజేషన్ ప్రక్రియను జగన్ తన మేధస్సు తో కనిపెట్టినట్టుగా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పాతర్ల విమర్శించారు కేవలం కేంద్రం పేరును మార్చి తన పేరు ముదించుకొని నాదే అంత అనడం జగన్ కే సాధ్యమైందని ఆయన ఎద్దేవా చేశారు దేశంలో అనేక రాష్ట్రాల్లో ఈ పేపర్ లెస్ రిజిస్ట్రేషన్లు ఉన్నా ఏ సీఎం కూడా ఇలా డబ్బా కొట్టుకోలేదని ఆయన విమర్శించారు డిజిటల్ ఇండియా కేంద్రం కల అయితే దాన్ని డిజిటల్ జగన్ గా పేరు మార్చి మోసం చేయడం జగన్ కల అని ఆయన విమర్శించార రీ– సర్వే పేరుతో జగన్ ఫోటో పిచ్చి..... రాష్ట్రంలో రైతులకు చెందిన పట్టా పాసు పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటోలు ముద్రించుకుని పిచ్చి తుగ్లక్ మాదిరి వ్యవహరించడం తన తాతల ఇచ్చిన ఆస్తులా ఫీలై రాష్ట్ర రైతాంగానికి షాక్ ఇచ్చాడని ఆయన విమర్శించారు పాస్ పుస్తకాలపై తన బొమ్మలు వేయడం జగన్ 100 కోట్లు ప్రజాధనాన్ని వృధా చేశాడని. రీ సర్వే పేరుతో పొలాల్లో పాత సర్వే రాళ్లు పై 700 కోట్లు ఖర్చు చేసి తన ఫోటోలు. పేర్లు చెక్కించుకున్నాడని ఆయన విమర్శించారు ప్రజల వ్యక్తిగత భూమి పత్రాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని హైకోర్టు కూడా తీవ్రంగా ఆక్షేపించిందని ఆయన గుర్తు చేశారు కోటవి ప్రభుత్వం రాగానే ఆ ఫోటోలు పుస్తకాలు రద్దుచేసి మళ్ళీ గౌరవప్రదమైన రాజ్యముద్రలతో కూడిన పాసు పుస్తకాలను రైతులు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. సచివాలయంలో రిజిస్ట్రేషన్లు– వ్యవస్థల విధ్వంసం తప్ప భద్రత ఎక్కడ?. సరైనా శిక్షణ లేని సచివాలయ సిబ్బందికి రిజిస్ట్రేషన్లు. ఈ బాధ్యతలు అప్పగించడం అంటే ప్రజల ఆస్తులను పణంగా పెట్టడాని ప్రతి గ్రామంలోను తన మార్కుఉండాలనే తాపత్రయంతో వ్యవస్థలను జగన్ నాశనం చేశాడని ఆయన విమర్శించారు కేవలం తన రాజకీయ ఉనికి నీ చాటుకోవడానికి సత్య వాళ్ళయాలను రిజిస్ట్రేషన్ సెంటర్లుగా మార్చి ప్రజల ఆస్తులతో చెలగాటమాడాడని కేవలం పబ్లిసిటీ స్టంట్ కోసమే రిజిస్ట్రేషన్ పేరుతో నాటకం మాట్లాడడానికి ఆయన విమర్శించారు రిజిస్ట్రేషన్ శాఖకు రావలసిన ఆదాయానికి జగన్ గండి కొట్టాడని ఆయన విమర్శించారు గత ఐదేళ్ల పాలనల్లో స్టాంప్ డ్యూటీ. రిజిస్ట్రేషన్ ఫీజులు నాలుగు సార్లు పెంచి సామాన్యుడి సొంతింటి కల దూరం చేశాడని. ఆదనపు భారం వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని లక్షలాది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం ప్రజల ఆస్తులపై జగన్ రెడ్డి నల్ల చట్టం.... జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం ప్రకారం ప్రజల భూ హక్కును లాగేసుకున్నాడని వైసిపి నాయకులు చెబితే అధికారులు భూమిని ఎవరి పేరు కైనా మార్చేసే వ్యవస్థను జగన్ సృష్టించాడని ఆయన విమర్శించారు ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం ద్వారా వైసీపీ నేతల ల్యాండ్ కబ్జాకు పెన్నాగం పన్నారని. ప్రభుత్వం మారడంతో జగన్ పన్నాగం బెడిసి కొట్టిందని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి ప్రజల హక్కులను కాపాడిందని రాష్ట్రంలోని రైతాంగం అంతా ముఖ్యమంత్రి చంద్రబాబుకు జై జై జైలు పలుకుతున్నారని పాతర్ల రమేష్ తెలిపారు

# ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా ఆధ్వర్యంలో 450 స్టాల్స్ ఏర్పాటు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







**శేరిలింగంపల్లి,డిసెంబర్ 22 (వార్తాప్రభ)**మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండ్లూమ్స్,మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్,గవర్నమెంట్ అఫ్ ఇండియా,నేషనల్ జ్యూట్ బోర్డు మరియు శిల్పారామం సంయుక్త నిర్వహణలో 450 స్టాల్స్ శిల్పారామం లో కొలువు తీరీ ఉన్నాయి. ఝూముడని, మంగళగిరి, గొల్లబామ,నారాయణపేట,కాశ్మీరీ సిల్క్,చికెంకారి వర్క్,బనారస్, చీరలు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం సాయంత్రం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు పంపించిన సిద్ది ధమాల్ ఆఫ్రికన్ ట్రైబ్స్ శ్రీ హనీఫ్ అబుబ్బల్ మీయవ బృందం అలరించింది. పద్మ కళ్యాణ్ నిర్వహిస్తున్న శంభు కింకిణి ఫెస్టివల్ లో కళాకారులూ సంచలన,పదవర్ణం,వసంత స్వరజతి అంశాలను సంచలన స్కూల్ అఫ్ డాన్స్ పద్మకల్యాణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి మెప్పించారు. కీర్తి శేషులు పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి ఆర్ట్ అకాడమీ వెంపటి శ్రీమోయి బృందం శ్రీ కృష్ణ పారిజాతం నృత్య రూపకం ఎంతగానో అలరించింది.

# ఆరోగ్య ధీమా....ముఖ్యమంత్రి సహాయ నిధి....




**గాజులరామారం డిసెంబర్ 22, (వార్తాప్రభ) :** గాజుల రామారం 125 డివిజన్ చంద్రగిరి నగర్ కు చెందిన కలీమా (50) భర్త భక్షు మియా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు యూసుఫ్ ఖాన్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2.00 లక్ష రూపాయలను మంజూరు చేయించగా సోమవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ మరియు ఇతర ముఖ్య నాయకులు లబ్ధిదారులు కలీమా కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్వోసీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్నా చౌదరి, బాబీ చౌదరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిబాబు కు ఇందిరా ప్రియదర్శిని సత్కారం



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ను ను రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నాడు మునిసిపాలిటీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం శాలువా తో పుష్పగుచ్చం తో సత్కరించిఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం చెన్నుబోయిన చిట్టిబాబు కి ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం శుభపరిణామమని, పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవి ఇస్తుందని అన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని,ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని,రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తాము పని చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో యూనిట్ కన్వీనర్,కో కన్వీనర్లు బెజవాడ గణపతి, పజ్జూరు శ్రీనివాసరావు,గ్రామ పార్టీ సెక్రటరీ బడుగు రమేష్, పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి),వేములకొండ నాగరాజు, పజ్జూరు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి లక్ష్యా పాఠశాల విద్యార్థుల రూ. 2400 ల వితరణ



**కోదూరు, డిసెంబర్22(వార్తా ప్రభ)** :కోదూరుకు చెందిన ఓ వృద్ధురాలికి ఆమె జీవన భృతి కోసం... లక్ష్యా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రూ. 2400 ల వితరణగా సోమవారం అందించారు. లక్ష్యా పాఠశాల డైరెక్టర్ వి. శివనాగరాజు సహకారంతో పాఠశాల విద్యార్థులు మానవతా దృక్పథంతో ఈ సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీ. లక్ష్మీపతి, సిబ్బంది పాల్గొన్నారు.

# వృధాగా పోతున్నా పట్టించుకోరా..?

- నూజివీడు ట్రిపుల్ ఐటి కి వెళ్లే కృష్ణా వాటర్ పైపు లైన్ లీక్
- భారీగా పోతున్న కృష్ణా జలాలు
- కలుషితమవుతున్న డ్రింకింగ్ వాటర్
- కోడూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద కృష్ణా వాటర్ పైపు లైన్ లీక్
- పట్టించుకోని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు





**జి.కొండూరు(కోడూరు),డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** మండలంలోని కోడూరు గ్రామంలో విజయవాడ-విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారి పక్కన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ గేటు వద్ద నూజివీడు ట్రిపుల్ ఐటి కి వెళ్లే కృష్ణా వాటర్ మేజర్ పైపు లైన్ లీక్ అవడంతో కృష్ణా జలాలు (త్రాగునీరు) వృధాగా పోతున్నాయి. రహదారిపై వచ్చే పోయే ప్రజలు త్రాగునీరు వృధాగా పోతున్నా పాంట్టించుకోరా? అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. పైపులైన్ లేకేజీ కారణంగా ఆ ప్రాంతంలో ఆర్ అండ్ బి రహదారిపై కృష్ణా వాటర్ జాలు కాలువ ను తలపిస్తోంది. పైపులైన్ లేకేజి కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు లోపలికి వెళ్లేందుకు, బయటికి వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారు. పైపు లీక్ కారణంగా రోడ్డు బురదగా మారడంతో పుస్తకాల బ్యాగ్ తగిలించుకుని వెళ్లే విద్యార్థులు జారి పడుతున్నారు. గత మూడు నెలలుగా కృష్ణా వాటర్ లీకవుతూనే ఉంది. పైపులైన్ లీక్ అవుతుందని తెలిసి కూడా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పైప్లైన్ లీక్ అయిన చోట రోజుల తరబడి వాటర్ నిల్వ ఉండటంతో త్రాగు నీరు కలుషితం అవుతున్నాయని గ్రామస్తులు అంటు న్నారు. అయినప్పటికీ ఆంబ్ల్యూఎస్ అధికారులు సమస్యను పరిష్కరించడంలేదు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి కృష్ణా జలాలను ఫిల్టర్ చేసి ప్రజలకు అందిస్తున్నప్పటికీ పైపు లైన్ లీకేజీల కారణంగా కలుషిత నీటిని త్రాగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారు లు స్పందించి కృష్ణా జలాల పైపు లైన్ లీకేజీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గుడివాడ అభివృద్ధి కోసం నిరంతరం తపించే కృషీవలుడు "ఎమ్మెల్యే వెనిగండ్ల రాము"

**-ధనియాల పేట పాత కాలనీ సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు..**



**గుడివాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషితో 30 వార్డ్ ధనియాల పేట నందు మూడు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలు పనులు చేపట్టడం జరిగినది. సోమవారం ఉదయం ధనియాల పేట పాత కాలనీ సి సి రోడ్డు నిర్మాణ పనులను కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మీడియాతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కొడాలి నాని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు 30 వార్డుకు చేయలేదన్నారు. 2014-19 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధనియాల పేట కొత్త కాలనీ అంతర్గత రోడ్లు ప్రధాన రహదారి మరియు కచ్చా డ్రైనేజీలు అమృత పథకంలో భాగంగా మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేయడం జరిగినది. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా ఒక్క వార్డుకి అభివృద్ధి పనుల నిమిత్తం సి.ఎం స్పెషల్ గ్రాంట్ మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసిన దమ్మున్న నాయకుడు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అని అన్నారు. ప్రధానంగా వార్డుకి శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కరించడానికి కొత్త కాలనీలో ఉన్న రిజర్వుడు సైట్ లో మంచినీటి ట్యాంకి నిర్మాణం చేయడానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగినది. ప్రజలపై ఆయనకు ఎంత ప్రేమ వాత్సల్యం ఉన్నది అనడానికి ఇది నిదర్శనం. ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో 30వ వార్డు దినదిన అభివృద్ధి చెందుతుంది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదని నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం కృష్ణా శాఖ ఆధ్వర్యంలో అపర గణిత బ్రహ్మ లక్కోజు జయంతి మహోత్సవం

**-అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం..**



**గుడివాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన పట్టణంలోని శ్యామలా నగర్ నందు గల శ్రీశ్రీశ్రీ కాత్యాయని దేవి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం (ఆం. ప్ర. వి. బ్రా. సే. సంఘం) కృష్ణా జిల్లా శాఖ వారీ అధ్వర్యంలో "అపర గణిత బ్రహ్మ" లక్కోజు సంజీవరాయ శర్మ గారి 118వ జయంతి మహోత్సవం మరియు పురస్కారాల ప్రధానోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత లక్కోజు సంజీవరాయ శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం గణిత శాస్త్ర టీచర్స్ కి సన్మానం చేయుట మరియు కళాంజలి స్కూల్ విద్యార్థిని విద్యార్థులుకు పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేసారు. సంఘం ప్రధాన కార్యదర్శి డా॥ పుల్లేటికుర్తి ఎస్.వి. శ్రీనుబాబు సభా పరిచయంగా వ్యవహరించగా.. ముఖ్య అతిధిగా ఆం. ప్ర. విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భవిరి శంకర్ నాథ్, విశిష్ఠ అధిగా మచిలీపట్నం అడ్వకేట్ పి. దేవేంద్ర కుమార్, గౌరవ అతిధిలు రాష్ట్ర అధ్యక్షులు కోసూరి రాజశేఖర్, స్వరశిల్పి సామ్రాట్, కళారత్న డా॥ భవిరి రవి లు పాల్గొనగా.. కార్యక్రమ సమన్వయకర్తగా పెడన శాఖ ఆర్థిక కార్యదర్శి కె. దిలీప్ కుమార్ వ్యవహరించారు. చిట్టూరి ప్రవీణ్ కుమార్ వందన సమర్పణ గావించిగా పెడన శాఖ కార్యదర్శి పి.ఎల్. పూర్ణచంద్రరావు మరియు పెద్ద ఎత్తున విశ్వ బ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

# రెండు చిన్న చుక్కలతో ఆరోగ్య భవిత - సర్పంచ్ జలసూత్రం కొండలరావు

**-అమ్మవారిగూడెంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్**




**ఆగిరిపల్లి,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** రెండు చిన్న పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవితకు బాటలు వేస్తాయని అమ్మవారిగూడెం గ్రామ సర్పంచ్ జలసూత్రం కొండలరావు పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండల పరిధిలోని అమ్మవారిగూడెం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను ఆదివారం గ్రామ సర్పంచ్ దుర్గారావు సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్క లు వేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పోలియోను అంతమొందించినప్పటికీ అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తప్పకుండా చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించాలని కోరారు. మిగిలిపోయిన చిన్నారులకు ఈ నెల 22, 23వ తేదీల్లో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ఇంటింటి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంద తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు జలసూత్రం దుర్గారావు, టీడీపీ గ్రామ పార్టీ వైస్ ప్రసిడెంట్ అప్పికట్ల ప్రశాంత్ కుమార్, డి.సునీత, జె.మార్తమ్మ, సిహెచ్. నాగేశ్వరమ్మ, ఆర్.జ్యోతి రాణి పాల్గొన్నారు.

# ప్రాథమిక అగ్ని నివారణ, ప్రథమ చికిత్సలపై శిక్షణ తరగతులు

**-గుడివాడ అగ్నిమాపక కేంద్రం ఏడిఎఫ్ఓ ఆంజనేయులు నేతృత్వంలో..**



**గుడివాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** గుడివాడ -విజయవాడ రోడ్‌లో పెదపారుపూడి గ్రామ శివారులో గల విశ్వభారతి వైస్ వుడ్స్ ఇంగ్లీష మీడియం హై స్కూల్ నందు ప్రాథమిక అగ్ని నివారణ మరియు ప్రథమ చికిత్స శిక్షణ పై మూడు రోజుల తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమం నందు స్థానిక జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి జె. అంజనేయులు, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ రామవరపు మంజుల, డీన్ చంద్రశేఖరన్, ప్రిన్సిపాల్ కొడాలి సునీత, వైస్ ప్రిన్సిపాల్ అత్మూరి శిరీష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడిఎఫ్ఓ అంజనేయులు మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న విశ్వభారతి వైస్ వుడ్స్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలపై అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని, ఈ మూడు రోజులలో అగ్ని మాపక కేంద్ర సిబ్బంది చెప్పేటువంటి అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించడం, వారిచే నివారణ పద్ధతులు ప్రాథమికంగా వారిచే డెమో నిర్వహించడం జరగుతుందని తెలియజేశారు.

# పోలవరం ప్రాజెక్టుకు 'పొట్టి శ్రీరాములు' పేరు హర్షణీయం..

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేసిన భాజపా కన్వీనర్ సూరే గాంధీ



**గుడివాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అవతరణ ప్రధాత అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుని పోలవరం ప్రాజెక్టుకు పెట్టాలి అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని యావత్ భాషా ప్రయోక్త రాష్ట్రాల ప్రజలు హర్షిస్తున్నారన్నారనీ మచిలీపట్నం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూరే గాంధీ మీడియాతో మాట్లాడుతూ తొలుత జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేసు కుంటూ మీరు సూచించిన ఈ నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ లు మాట్లాడుతూ ఒక మంచి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటారనీ ఆశాభావం వ్యక్తం చేసారు. పొట్టి శ్రీరాములు 56 రోజుల అమరణ నిరాహార దీక్ష చేసినందులకు వారికి తగిన గుర్తింపు ఈ విధంగా ఇవ్వడం పార్టీలకతీతంగా ప్రజలందరూ సంతోషిస్తారనీ కొనియాడారు. కూటమి ప్రభుత్వం వెంటనే పోలవరం ప్రాజెక్టుకి పొట్టి శ్రీరాములు పేరుని నామకరణం చేయాలనీ సూరే గాంధీ కోరారు.

# విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

- బివిపి గుడివాడ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న స్వామి వివేకానంద మాసోత్సవాలు..



**గుడివాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ తరపున సోమవారం మధ్యాహ్నం స్వామి వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా మహోత్సవాలు జరుపుకుంటున్నాం.. ఈ మాసోత్సవాల్లో భాగంగా సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం జరిగింది. నేటి వక్తగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీకి చికాగో విశేషాలను, చాణుక్యుని సూక్తులను (కాక దృష్టి, భక ధ్యానం, శుభాకాంక్షలు నక నిద్ర, హితమిత ఆహారం, నిడంబరత) మొదలగు విషయాలను విశదీకరించారు. సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ చోడవరప విజయ్ కుమార్ మాట్లాడుతూ విన్న ప్రతి విషయాన్ని మన జీవితంలో పాటించాలి అని.. అప్పుడే ప్రతి విద్యార్థి తమకు గమ్యాన్ని చేరుకుంటారు అని తెలియజేశారు.. విద్యార్థుల్లో పట్టుదల తో పాటు ఆరోగ్య జీవనాన్ని ఎలా అలవర్చుకోవాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షురాలు తిరుమల శెట్టి హారిక, ప్రాజెక్ట్ కో కన్వీనర్ పినపాల చంద్రశేఖర్ గారు, టంగుటూరి శ్రీనివాస్ గారు, డా॥ రాధ కృష్ణ, సామీ రామ్మోహన్ రావు మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సనాతన భారతీయమే మన సంస్కృతి సంప్రదాయం

- శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కూచిపూడి నృత్యోత్సవం -2025..



**గుడివాడ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ఆదివారం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియం ఎదురుగా గల ఉపద్రష్ట వారి బ్రాహ్మణ సత్రంలో ద్వారకా సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సంఘ కళాకారుణి జయన్య నేతృత్వంలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హైదరాబాద్ వారీ సౌజన్యముతో అద్భుతంగా నిర్వహించారు. ముఖ్యంగా సనాతన భారతీయమే మన సంస్కృతి సంప్రదాయం అనే సూక్తితో కూచిపూడి నాట్య ఉత్సవాలు రంగ, రంగ వైభవముగా జాతీయ నాట్య ఉత్సవాలులో రాష్ట్రం వ్యాప్తంగ కళాకారులు, టీం కళాకారులు వచ్చి తమ కూచిపూడి నాట్య విన్యాసాన్ని ఆనందభరితముగా ప్రదర్శించడం జరిగినది. అర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కామినేని శ్రీనివాసరావుల చేతుల మీదుగా పలువురు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా గురువాలకు శాలువాలతో బోకేలతోను, జ్ఞాపికల తోను మరియు సిద్ధేంద్ర కళాసాగర్ పురస్కారము కళాకారుణులకు నాట్య కిరణము తో.. శిశు బృందాలను ప్రశంస పత్రాలతో జ్ఞాపికలతో అందజేశారు. అద్యంతం వ్యాఖ్యాతగా డా. సత్యనారాయణ బాబు వ్యవహరించారు. ఈ క్రమంలో అనేక మంది పుర ప్రముఖులు వీక్షించి అభినందనలు జయన్యాకు తెలియజేయడం జరిగినది. రాధేశ్యామ్, వినయ్, సత్యనారాయణల బాబు లు పిల్లల గురించి కళలను గురించి చక్కగా వివరించారు. అన్ని కంటే ముఖ్యముగా కళాకారిణి కౌముది మాట్లాడుతూ నాట్యాన్ని గురించి తెలియజేస్తూ కుమారి జైన్యకు ఆశీస్సులు అందజేశారు. అదే రీతిగా సంస్థను గురించి సంస్థ అధ్యక్షుడు దండమూడి సీతారామ స్వామి, ఉపాధ్యక్షుడు మరీదు శ్రీనివాసరావు లు మాట్లాడుతూ సంస్థ కార్యక్రమాలను పేర్కొన్నారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన సమితి సభ్యులకు, పుర ప్రముఖులకు, హితులకు పేరుపేరునా ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ డి. నారాయణమూర్తి, ఎల్లమంద, జోగ నాగేశ్వరరావు, తోట ప్రసాదు, మన్య రామ్మోహనరావు, జన్య బాబాయి సుబ్బు, అరుణ, దండమూడి జయలక్ష్మి, డిల్లేశ్వరరావు, నాగేశ్వరమ్మ, లక్ష్మి, అన్నదాన కన్వీనర్ సూరభతుల వెంకటలక్ష్మి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోకుల్ కృష్ణ యాదవ సేవా ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ముసునూరు,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** శ్రీ గోకుల కృష్ణ యాదవ సేవా ట్రస్టు10వ నూతన సంవత్సర 2026 క్యాలెండరులు ఆవిష్కరణ కార్యక్రమం ముసునూరు మండలం, చెక్కపల్లి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ కృష్ణా ఆలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు చిర్రా. కోటేశ్వరరావు, ఆధ్యాత్మిక సలహాదారులు జువ్వనబోయిన. నర్సింహారావు (సిద్ధాంతి ), ఉపాధ్యక్షులు మానికల గంగాధర్ , ఫౌండర్ & ట్రెజరర్ ఆర్ల. గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి కాట్రు. తారకేశ్వరరావు మరియు కార్యనిర్వాహక కార్యదర్శి చింతా. నాగమణి, తట్టుకోల. నాగేశ్వరరావు , ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేల్పురి. శివాజీ ,నాగేశ్వరరావు , ఆర్ల. వెంకటేశ్వరరావు , ట్రస్ట్ సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు కందుల. పిచ్చయ్య, పాకనాటి. రాజారావు , భాస్కర్, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్ని ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ కలిసిన జంక్షన్ సిఐ ఎల్ రమేష్



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన లోధన రమేష్ ఆదివారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డకు సీఐ పూల మొక్కను బహుకరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలో ప్రజల సుఖశాంతులతో జీవించేందుకు కృషి చేయాలని యార్లగడ్డ సూచించారు. కోడిపందాలు, పేకాట వంటి జూదాలను నియంత్రించాలని జూదాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

# రైతు సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉండాలి

- బాధ్యతలు చేపట్టిన నందిగామ వ్యవసాయ మార్కెట్ పాలక వర్గసభ్యులు
- పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** రైతుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం అందుబాటులో ఉండాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. సోమవారం నందిగామ మార్కెట్ యార్డ్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, పాలకవర్గానికి తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అనుసంధానంగా నేషనల్ హైవేపై నందిగామ మార్కెట్ యార్డు ఉండటం రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గ సభ్యులు ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులతో సమన్వయం కలిగి పని చేస్తూ, రైతాంగానికి అవసరమైన సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపడేలా కృషి చేయాలని కోరారు. రైతులు నేరుగా తమ సమస్యలను చెప్పుకునేలా పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, మార్కెట్ యార్డు అభివృద్ధికి సమిష్టి బాధ్యతతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, రైతు నేతలు, అధికారులు, పాలకవర్గ సభ్యులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు ప్రేమ,దయా, కరుణ కలిగి ఉండాలి

**-16వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి శ్రీనివాసరావు**




**నందిగామ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక కోర్టు భవన సముదాయం ప్రాంగణంలో నందిగామ 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఛాంబర్ లో న్యాయవాదుల సమక్షంలో జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు సెమీ క్రిస్మస్ కేక్ కోసి ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి న్యాయమూర్తి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరూ న్యాయం కోసం పనిచేయాలని మరియు క్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలను ఆనందంతో, భక్తి శ్రద్దలతో అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ప్రేమ, దయా, కరుణ కలిగి ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు ఎక్కిరాల హనుమంత రావు, మన్నెం నారాయణరావు, ఈశ్వర పగడ రంగారావు, మట్టా ప్రసాద్, పీవీ నరసింహారావు,మహమ్మద్ అమీన్,మొగిలిచర్ల లక్ష్మీకాంత్,ఎస్ఎంకె అజాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, బలుసు పాటి సురేష్, దారెల్లి అరుణ కుమార్,యరగని వీరబాబు మరియు అడ్వకేట్ గుమస్తాలు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొని ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకను నిర్వహించడం జరిగినది.

## యు టీ ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా కొప్పినీడి



**కృత్తివెన్ను,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** సి కన్వెన్షన్ బంటుమిల్లి ఆదివారం జరిగిన యు టీ ఎఫ్ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశంలో కృతివెన్ను మండలం నుండి కొప్పినీడి సూర్య ప్రకాష్ రాష్ట్ర కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎప్పుడూ అండగా ఉంటానని , ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో అభిమానమని,నూతన కౌన్సిల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలానికి చెందిన బొర్రా వీరాస్వామి,సైకం ఆదినారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శిలు ఎండి షౌకత్ హుస్సేన్,బి కనకా రావు గారికి మరియు కె ఏ ఉమామహేశ్వరరావు, జె లె నిన్ బాబు , ఎన్ ప్రభాకర రావు,పులి పద్మాంజలి, ఎన్ ప్రభాకరరావు,ఎం వరప్రసాద్, జె జాన్సీ, టి సీతారామయ్య,పి శివకోటేశ్వరరావు, ఉండి పురుషోత్తం, సానా రామకృష్ణ,వీరంకి శ్రీనివాసరావు, గూడవల్లి చంద్రమోహన్,చందు రంగనాయకులు తదితరులకు కృత్ఞతలు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమం రెండో రోజు



**కృతివెన్ను,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** కృతివెన్ను పిహెచ్ సి పరిధి లోని గుడిదిబ్బ ఎస్ టీ కాలనీ మరియు సంఘముడి స్కూల్ ఎదురుగా పాకలు వేసుకొని ఉంటున్న పాపులేషన్ కి మొబైల్ టీమ్ ఆధ్వర్యంలో సోమవారం పోలియో డ్రాప్స్ వేసినట్లు వైద్యాధికారి సాయి సందీప్ తెలిపారు మొబైల్ టీమ్ ద్వారా ఎవరైనా పిల్లలు పోలియో డ్రాప్స్ వేపించుకోకుండా ఉన్న హైరిస్క్ ఏరియా వాళ్ళని మరియు హైవే మీద వెళ్ళే వాళ్ళకి కూడా చెక్ చేసి వ్యాక్సిన్ వేశామని జర్నీ లో ఉన్న వాళ్ళకి కూడా వేశామని ,,రోడ్డు మీద ఉన్న పిల్లలకి వ్యాక్సిన్ వేసాం అని హరిజనవాడ లో ఉన్న పిల్లలకి చేతి మార్కింగ్ చెక్ చేయటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ గంగాధరరావు, మెరమ్మ, ఇనయ్టుల్లా,పాల్గొన్నారని వైద్యాధికారి తెలిపారు

## ప్రముఖ పుణ్యక్షేత్రం కు రూ 2 లక్షల విరాళం




**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోవెలుగొందు తున్న ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ గోపయ్యస్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో ఆదివారం గుంటూరు జిల్లాపెదకాకాని మండలం తకెళ్ళ పాడు గ్రామానికి చెందిన అత్తోటి సుభారావు, వెంకట పద్మావతి దంపతులు 2 లక్షల పై గా విరాళాని డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి, బి. మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అన్నదానం కు 1 లక్ష 116/,గోశాలలో గోవుల సంరక్షణ కు 1 లక్ష 116/ అందచేశారు. అనంతరం దాతలకు వేద పండితులు ఆశీర్వాశనం చేసి అమ్మ వారి శేషా వస్త్రాలు, తీర్ధ ప్రసాదాలు అందజేశారు..



కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు గా నియమితులైన ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ని కృష్ణాజిల్లా టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని(మైలవరం నియోజకవర్గం).వీరంకి గురుమూర్తి కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందిరా ప్రియదర్శిని వెంట జి.కొండూరు యూనిట్ కన్వీనర్, కో -కన్వీనర్లు బెజవాడ గణపతి, పజ్జూరు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ సెక్రటరీ బడుగు రమేష్, జి.కొండూరు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి),వేముల కొండ నాగరాజు, పజ్జూరు సాయిరామ్ తదితరులు ఉన్నారు.

**-జి.కొండూరు,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :**

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

**• ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్**




**రామచంద్రపురం,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ శ్రేణులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరిని ఘనంగా సత్కరించినకృష్ణవేణి ఐ టి ఐ విద్యాసంస్థల అధినేత రమేష్

**-ఏపీ ఆర్య వైశ్యులలో ఒకే ఒక్కడు డా. కొల్లూరి**



**పెడన,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి విద్యార్థి సహాయ నిధి (కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ) వ్యవస్థాపకుడు కొత్తగుండు రమేష్ మచిలీపట్నం కృష్ణవేణి ఐటిఐ కళాశాలలో నిర్వహించిన అర్హత కలిగిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ను మచిలీపట్నం కృష్ణవేణి ఐటిఐ విద్యాసంస్థల అధినేత కొత్తగుండు రమేష్ దుశ్యాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డా. కొల్లూరి గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన డా. కొల్లూరి సేవా రంగంలో రెండు గౌరవ డాక్టరేట్ అవార్డులు మూడు రాష్ట్రపతి అవార్డులు ఒక ప్రధానమంత్రి అవార్డుతో పాటు 15 జాతీయ అవార్డులు అందుకున్న ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఒకే ఒక్కడు డా. కొల్లూరి అని రమేష్ ప్రశంసించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా అధ్యక్షులు మామిడి ప్రసాద్ మాట్లాడుతూ డా. కొల్లూరి పేద ప్రజలకు అందించిన నిస్వార్ధ సేవలకు అనేక అవార్డులు అందుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రసాద్ డా. కొల్లూరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇమ్మడి నాగభూతారావు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా బ్లాసమ్స్ బిజీ బడ్స్ స్కూల్స్ అధినేత్రి అచ్యుత కన్య మచిలీపట్నం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గెల్లి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు





**రౌతులపూడి,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రౌతులపూడిలో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రతిపాడు వైఎస్సార్ ఇన్చార్జి ముద్రగడగిరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరన్ని ప్రత్తిపాడు నియోజకవర్గం కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ప్రారంభించారు. జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛంధంగా 52 మంది రక్తం దానం చేసారు. .అనంతరం వృద్ధులకు దుప్పట్లు,రగ్గులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జెడ్పీటిసి గొల్లు చిన్న దివాణం,శరణం శ్రీను ,వాసిరెడ్డి భాస్కర్ బాబు ,అత్యంత సాంబమూర్తి,గ్రామ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సుంకర భవానికి అమరావతి విశిష్ట సేవా పురస్కారం



**పెడన,డిసెంబర్** 22 (వార్తాప్రభ) : ప్రముఖ యోగా గురువు సుంకర భవానికి అమరావతి విశిష్ట సేవ పురస్కారం లభించింది. పి 4 మార్గదర్శకుల మహెూత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని నిర్వాహకులు భావనీ కి అందజేశారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చాంబర్ ఆఫ్ రియలటర్స్ అండ్ బిల్లర్స్ అసోసియేషన్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పి ఫోర్ మార్గదర్శకులను తయారు చేసి బంగారు కుటుంబాలను తయారు చేయడం ఎంపీ లక్ష్యంగా పెట్టుకున్నారు. సేవా రంగంలో రాణిస్తున్న పారిశ్రామికవేత్తలు వ్యాపారవేత్తలు కళాకారులు వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న వారిని ఈ సందర్భంగా సత్కరించారు. ప్రముఖ యాంకర్ ఉదయభాను కార్యక్రమం ఆర్గనైజర్ నారాయణ నర్రా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. యోగ గురువుగా ప్రసిద్ధి చెందిన యోగిని భావనీని ఈ సత్కారానికి ఎంపిక చేశారు. ఈ విభాగంలో ఇప్పటికే ఆమె ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. యోగా అంటే శారీరక సంబంధమైన క్రియ కాదని ఆరోగ్యాలను మెరుగుపరిచే అద్భుతమైన ప్రక్రియ అని భావనీ వార్తప్రభ ప్రతినిధి తో అన్నారు.

## హక్కులు బాధ్యతలు పట్ల అవగాహన పెంపొందించాలి జాయింట్ కలెక్టరు నిశాంతి



**అమలాపురం,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ప్రతి వినియోగదారుడు వారి హక్కులు బాధ్యతల పట్ల అవగాహన పెంపొం దించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పిలుపు నిచ్చారు. సోమవారం సమనస నందు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జాతీయ వినియోగదారుల వారో త్సవాలను పురస్కరించుకొని వినియోగదారుల అవగాహన సద స్సును జిల్లాస్థాయి అధికారులు పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు, సేవలను పొందే హక్కు ప్రతి వినియోగదారుడికీ ఉందని అదే విధంగా సరైన సమాచారం తెలుసుకుని, బిల్లులు తీసుకుని, మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండటం వినియోగదారుని బాధ్యత అన్నారు. వినియో గదారుల హక్కులు, ఫిర్యా దు పరిష్కార విధానాలు, డిజిటల్ లావాదేవీలలో భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పిం చాలన్నారు. అవగాహన కలిగిన వినియోగదారుడే బలమైన సమాజానికి పునాదన్నారు.అవగాహన కలిగిన వినియోగదారుడే శక్తివంతమైన వినియోగదారుడు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకుని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ వారోత్సవాల ద్వారా విని యోగదారులకు మోసాల నుండి రక్షణ, న్యాయం పొందే మార్గాలు తెలియ జేయాలన్నారు. వినియోగదారులకు తమ ఉన్న హక్కుల ద్వారా సురక్షిత ఉత్పత్తులు, సమాచారం, ఎంపిక, ఫిర్యాదు పరిష్కారం తెలియజేసి,మోసాలు, లోపాలు గుర్తించే అవకాశం పై ఈ వారోత్సవాల ద్వారా అవగాహన పెంపొం దించాలన్నారు. ఈ చర్యలు వ్యాపారులు నైతిక పద్ధతులు పాటించేలా ప్రోత్స హిస్తాయన్నారు. డిఆర్ఓ కే.ఈ.మాధవి ప్రసంగిస్తూ డిజిటల్ ఫిర్యాదుల పరిష్కారం వంటి ఆధునిక సాంకే తికతలపై దృష్టి సారించాలన్నారు.పాఠశాలల్లో వ్యాసరచన,వక్తృత్వపు పోటీలు నిర్వహించి విద్యార్థులను జాగృతం చేయాల మన్నారు ఫొటో ప్రదర్శనలు,సమావేశాల ద్వారా హక్కులను వివరించాలన్నారు. వినియోగ దారులు కొనుగోళ్లలో మేల్కొని, వస్తువుల నాణ్యత, ధరలు తనిఖీ చేసుకోవాలన్నారు వాణిజ్యంలో పారదర్శకత పెరుగుతుందనీ. దీర్ఘకాలంలో వినియోగదారుల శక్తి, న్యాయ సంరక్షణ విధానాలు మెరుగు పడతాయన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ ప్రసంగిస్తూ వినియోగదారులు తూకాలు, కొలతల్లో జరిగే మోసాల పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు రైతులు వినియోగించే ఎలక్ట్రానిక్ కాటాలను సంవ త్సరానికి ఒకసారి లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా సీల్ వేయిం చుకోవాలని సూచిం చారు. ఎరువులు, ఇతర వస్తువులు కొనుగోలు చేసే సమ యంలో వినియోగదారులు తూకం సరిగా ఉందో లేదో పరిశీలించాలన్నారు. తూకం లేదా కొలతల్లో తేడాలు ఉంటే మోసాలపై వెంటనే సంబంధిత అధి కారులకు, లేదా 1967 లేదా 1915 నంబర్కు ఫిర్యాదు చేయా లని కోరారు. అధికారులు పలు దుకాణాల్లోని ఎలక్ట్రానిక్ కాటాలు తనిఖీలు నిర్వహిస్తూ కచ్చిత త్వంతో ఉండేటట్లు, పర్య వేక్షణ వ్యవస్థను బలో పేతం చేసుకోవాలన్నారు. తూని కలు కొలతలు శాఖ నియంత్రణ అధికారి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాటాలు, తూకాలు సక్ర మంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాల న్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య మాట్లాడుతూ కొనుగోలు చేసిన పదార్థాలు తాజాగా ఉన్నాయా లేదా కాలం చెల్లిందా అనేది పరిశీలించాలన్నారు. జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాసరావు రహదారి భద్రత పట్ల స్ఫూర్తి దాయకమైన ప్రసంగాన్ని చేసి ఐదుగురు ఉపాధ్యా యులకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కోకోపేట్ చైర్మన్ అరికెల బలరామ మూర్తి ,శ్రీనివాస్, నగేష్, బీవీ సత్యనారాయణ, అభిరాంలను సన్మానించారు. 24 మంది విద్యార్థులకు బహుమతి ప్రధా నం చేశారు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులుగా 5000, 3000, 2000 నగదు,ప్రశంసా పత్రాలు జాయింట్ కలెక్టరు చేతుల మీదుగా బహుకరించారు తూనికలు కొలతలు శాఖ వైజ్ఞానిక ప్రదర్శనను ఆహ్వానితులందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస ప్రణతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లలను దత్తత తీసుకున్న మంత్రి సుభాష్

**-రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి, వారి భవిష్యత్తుకు భరోసా**



**రామచంద్రపురం,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** ఉట్రుమిల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన పితాని ధనుశ్రీ, భార్గవి సుధల కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచారు. తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లల్ని చూసి చలించి పోయారు. తక్షణం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించి ఇద్దరినీ దత్తత తీసుకొని వారి బాధ్యతలు పట్ల అండగా ఉంటానని గ్రామస్తులకు అభయం ఇచ్చారు. ఇటీవల పిల్లలు తండ్రి పితాని రాధాకృష్ణ అకస్మాత్తుగా మరణించాడు.ఆయన మరణంతో ఈ ఇద్దరు అమ్మాయిల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. ఈ విషయాన్ని స్థానికులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురాగా దత్తత తీసుకుని, పిల్లల పూర్తి బాధ్యత తనదని గ్రామస్తులకు మాట ఇచ్చారు. తండ్రి పెద్ద కార్యానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ మానవత్వం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సిద్దివారిపాలెంలో విజయవంతంగా హిందూ సమ్మేళనం

**–భాజపా సీనియర్ నాయకులు రామ్ కుమార్**



**రౌతులపూడి/ శంఖవరం,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** శంఖవరం మండలంలో సిద్దివారి పాలెం గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భాజపా సీనియర్ నాయకులు రామ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ఉద్దేశించి రామ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ ఎస్ ఎస్) 1925లో స్థాపించబడినప్పటి నుంచి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం, హిందూ సమాజ ఐక్యత, మన సంస్కృతి%-%సాంప్రదాయాల పరిరక్షణ, ధర్మ రక్షణ యొక్క ప్రాముఖ్యతపై ప్రభావవంతంగా ప్రసంగించారు. మ-ఖ్యంగా యువత హిందూ విలువలను ఆచరించి,తరతరాలకు అందించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి కార్యకర్తలు హిందూ పరిరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా రివైజ్డ్ బడ్జెట్ మున్సిపల్ సమావేశం

**• రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను పరిష్కరించండి**




**నందిగామ,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** స్థానిక బాబు జగజీవన్ రామ్ భవన్ లో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. 2025 – 2026 సం,, రానికి సంబంధించి రివైజ్డ్ బడ్జెట్ కు సంబంధించిన అంశాలపై సభ్యులు చర్చించడం జరిగింది. పలు అంశాలను చర్చించిన సమావేశంలో పట్టణంలో మంచినీటి సమస్య ను శాశ్వత ప్రాతిపదికను పరిష్కరించాలని,రానున్నది ఎండాకాలమని మంచినీటి కొరత రాకుండా చూడాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే లోవరాజు, కౌన్సిలర్లు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**కృత్తివెన్ను,డిసెంబర్ 22 (వార్తాప్రభ) :** కృతివెన్ను మండలం లోని పోడు జిల్లా పరిషత్ ప్లస్ ఉన్నత పాఠశాల లో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుక లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, క్విజ్ వ్యాస రచన డ్రాయింగ్ ముగ్గుల పోటీ వంటి పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఎన్నో గణిత సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన శ్రీనివాస రామానుజన్ ని స్ఫూర్తిగా తీసుకొని గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకావాలని, ప్రతీ మనిషి యొక్క జీవితం గణితం తో ముడిపడి ఉందని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి వీరస్వామి, కె. %చీ%. సుబ్రహ్మణ్య%శీ%, కె వెంకట్, కె వరలక్ష్మీ, జి ధనలక్ష్మీ, న్ పూర్ణచంద్ర రావు, స్. ఏడుకొండలు యూ పురుషోత్తం, ఎ మ్ బి కె రాజమణి, తదితరులు పాల్గొన్నారు...

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## సామాజికవేత్త డాక్టర్ విజయశ్రీకి సన్మానం



**ఏలూరు డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాలలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త విజయశ్రీ రొడ్డా( బుజ్జమ్మ )ను వెండితెర ఆణిముత్యాలు శీర్షికన ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ లో ప్రసాద్ ల్యాబ్ లో, ప్రముఖ నిర్మాత మాదాల నాగూర్, వెండితెర ఆణిముత్యాలు శీర్షికన గౌరవ సన్మాన మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్స్ ఆర్కే కళా సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెండితెర ఆణిముత్యాలు కింద తనను ఎంపిక చేసి సత్కరించడం పట్ల సంతోషంగా ఉందని ఆమె అన్నారు.ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఆమె పేర్కొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రమేష్ బాధ్యతలు స్వీకారం



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 22(వార్తాప్రభ)**కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా లొద్దాని రమేష్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు నెలల క్రితం సి.ఐ,సత్యన్నారాయణ ను కారణం లేకుండానే వి.ఆర్,కు పంపించారు. ప్రస్తుతం, ఆయన భీమవరం పనిచేస్తున్నారు. ఆయన వెళ్ళినప్పటి నుండి హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పోస్ట్ కాళీగానే ఉంది.నాలుగు నెలల క్రితమే విజయవాడ ఇంటిల్జెన్సీ డిపార్ట్మెంట్ లో ఉన్న రమేష్ ను ఇక్కడ నియమించినప్పటికి ఇంటెల్జెన్సీ నుండి రిలీవ్ ఆర్డర్ రాకపోవటంతో ఆరోజు నుంచి ఈ రోజు వరకు ఆ పోస్ట్ కాళీగానే ఉంచారు.ఇది పోలీస్ డిపార్ట్మెంట్ చరిత్రలోనే రికార్డ్ గా చెప్పుకోవచ్చు, సి ఐ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎల్ రమేష్ హనుమాన్ జంక్షన్ రాకతో లా అండ్ ఆర్డర్ మరింత ఆశాజనకంగా ఉంటుందని ఆశిద్దాం. సి ఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రమేష్ గతంలో గుడివాడ ,మచిలీపట్నం, మైలవరం ,అవనిగడ్డ లో పనిచేశారు.హనుమాన్ జంక్షన్ లో మోడల్ గా దాతల సహకారంతో అధునాతనమైన సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పూర్తయి రెండు సంవత్సరాలైంది.అయినా అద్దె ఇంట్లోనే నడుస్తుంది. ఈ విషయమై ఆయనను ప్రశ్నించగా జనవరి నెలలో కొత్త భవనం ప్రారంభిస్తామని తెలిపారు.

## పాత్రికేయ వృత్తిలో బ్రాండ్ అంబాసిడర్ తాడి రంగారావు

**పి 4 మార్గదర్శికుల మహోత్సవంలో అందుకున్న అమరావతి సేవా పురస్కారం**



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 22(వార్తాప్రభ)**గత 40 సంవత్సరాలుగా తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు కు ఆదివారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన పి 4 మార్గదర్శికుల మహోత్స%శ%లో విశిష్టమైన అమరావతి సేవా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (నాని ), విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ప్రోగ్రాం కు యాంకర్ గా ఉదయభాను వ్యవహరించారు.తాడి రంగారావు గత నాలుగు దశాబ్దాలుగా ఈనాడు, వార్త వంటి వివిధ పత్రికలలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. జర్నలిస్ట్ యూనియన్ లలో పనిచేసి జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తనవంతు కృషి చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అమరావతి క్యాపిటల్ రీజియన్ ప్రసిడెంట్ గా ఉన్నారు.ఇటీవల రాజస్తాన్ లో జరిగిన జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో పాల్గొన్నారు.కత్తి మీద సాము లాంటి విలేకరి వృత్తిలో ఏడు పదులు దాటినా నేటి యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచారు.అలాగే హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ గ్లోబల్ ప్రెసిడెంట్ గా మూడు సార్లు చేసి పలు అవార్డులను తన సొంతం చేసుకున్నారు.

## బల్లిపర్రు పెడన విద్యార్థినులకు వైజ్ఞానిక ప్రదర్శన లో ప్రథమ స్థానం



**పెడన వార్తప్రభ డిసెంబర్ 22:** జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో లో భాగంగా సోమవారం మచిలీపట్నంలోని లేడీ యాంప్థిల్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో జరిగిన (సైన్స్ ఎగ్జిబిషన్లో) పెడన మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బల్లిపర్రుకు చెందిన 8వ తరగతి విద్యార్థినిలు తులసి పి. నందిని లు గైడ్ టీచర్ లక్ష్మి దేవి పర్యవేక్షణలో రూపొందించిన " వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్నేట్ ప్లాస్టిక్ " అనే అంశంపై జిల్లాస్థాయి ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు ఎం ఈ వో సలోమి మండల విద్యాశాఖ అధికారి 2 వి హరనాథ్ లు తెలిపారు. ది 23, 24 తేదీలలో పోరంకి లోని మురళి రిసార్ట్స్ లో జరిగే రాష్ట్ర స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కృష్ణ జిల్లా తరపున పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి యూ. వి సుబ్బారావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, షీల్డును అందుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి 1, మండల విద్యాశాఖ అధికారి 2 విద్యార్థులను గైడ్ టీచర్ ని అభినందించారు.ప్రదర్శన .అంశం సారాంశం: పాలిథిన్ కవర్లను పారవేయకుండా సున్నం కలిపి షీట్స్ లాగా తయారుచేసి ఆ షీట్స్ ను కప్ బోర్డులు డోర్స్ తయారు చేయడానికి ఉపయోగిస్తాము.

# గణితానికీ మానవ జీవితానికి విడదీయరాని బంధం ఉంది.

**-డాక్టర్ ఆకెళ్ల సూర్యకనకదుర్గ**

**నెల్లూరు రవీంద్రభారతి స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు**



**విజయవాడ:డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గణితానికీ మానవ జీవితానికి విడదీయరాని బంధం ఉందనీ,విద్యార్థుల్లో గణితంపై భయాన్ని పోగొట్టి అయిష్టాన్ని ఇష్టంగా మార్చితే జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగవచ్చు అని ఎస్ఆర్ఎస్వి బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకెళ్ల సూర్యకనకదుర్గ అన్నారు.గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని విజయవాడ సత్యనారాయణపురం అలాగే రామవరప్పాడు లోని నెల్లూరు రవీంద్రభారతి స్కూల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా డాక్టర్ ఆకెళ్ల సూర్యకనకదుర్గ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణితానికి సాధన అవసరం అన్నారు.ఇష్టపడి చదివి సాధన చేస్తే లెక్కలంత సులువైన పాఠ్యాంశం మరొకటి ఉండదన్నారు.నిరంతరం ప్రోత్సహిస్తూ సాధన చేయించి గణిత ఫార్ములా లు నేర్పిస్తుంటే చక్కగా నైపుణ్యత సాధిస్తారన్నారు.వ్యక్తిగతంగానూ, జట్టు కృత్యంగా చేయిస్తే మెరుగైన ఫలితాలు వస్తుంటాయన్నారు.భారతీయ గణిత శాస్త్రజ్ఞుడి గా ప్రసిద్ధిగాంచిన శ్రీనివాస రామానుజన్ చిన్ననాటి నుంచి మ్యాథ్స్‌పై ఆసక్తి పెంచుకుని ఎన్నో గణిత అంశాలపై పరిశోధనలు చేసి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారన్నారు.

**నిజజీవితంలో ప్రతిచర్యా గణితంతోనే ముడిపడి ఉంటుంది:యడవల్లి రాధ** నిజజీవితంలో ప్రతిచర్యా గణితంతోనే ముడిపడి ఉంటుందని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ ప్రిన్సిపాల్ యడవల్లి రాధ పేర్కొన్నారు. రామానుజన్ చేసిన కృషి గణిత శాస్త్రంపై శాశ్వత ప్రభావాన్ని చూపిందని వెల్లడించారు. మనిషి పుట్టింది మొదలు చనిపోయే వరకూ అన్నింటికీ లెక్కలే ఆధారంగా నిలుస్తాయన్నారు. అందుకే పిల్లల్లో చిన్నతనం నుంచే గణితంపై భయాన్ని తొలగించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషిచేయాలన్నారు.రామానుజన్ మాదిరిగా గణితశాస్త్రవేత్తలుగా తయారుకావా లని పిలుపునిచ్చారు.నిజ జీవిత అంశాలను గణితంతో మేళమించి విద్యార్థులకు చక్కగా అర్థమయ్యే రీతిలో బోధన అందిస్తున్నామని తెలియజేశారు.జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన పలు గణిత అంశాలతో కూడిన గణిత ఎగ్జిబిషన్ ఆద్యంతం ఆకట్టుకుంది.గణిత ఎగ్జిబిషన్,గణిత అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ వి.నాగ రాజేశ్వరి, డీన్ టి.శ్రీకాంత్, ఎజిఎం కేశవ రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకుడు జగన్

**● కోటి సంతకాలు ఓ నాటకం ● పెట్టుబడుల వెల్లువతో ఓర్వలేని వైసిపి ● మాజీ సిఎంపై కేసు నమోదు చేయాలి ● దేశం నేత 'కాపా' ధ్వజం**



**నూజివీడు, డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువగా వస్తున్నాయని, ఈ పెట్టుబడులు చూసి వైకాపా నేతలు ఓర్వలేకపోతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ భవన్లో విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలను సుమోటుగా తీసుకొని కేసు నమోదు చేసి ఆయన్ని విచారించాలని డిమాండ్ చేశారు. నూజివీడు మాజీ ఏఎంసీ చైర్మన్ రాంచర్ల సర్పంచ్ కాప శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం శంకుస్థాపనలు చేసి వదిలేసిన మెడికల్ కళాశాలలను గాడిలో పెట్టేందుకు పిపిపి విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. గత ప్రభుత్వం విధ్వంసకర పాలనను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడుపుతున్న చంద్రబాబు నాయుడు పై బురద జల్లాలనే ఉద్దేశంతో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు జగన్ రెడ్డి కుటీల ప్రయత్నం చేశారన్నారు. పిపిపి విధానానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెబుతూ తీసుకున్న కోటి సంతకాల వివరాలను ఆధార్ కార్డులతో సహా వైసిపి నాయకులు బయటపెట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కోటి సంతకాలు ఒక బూటకం అని కాపా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.

# రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి... స్కూల్ డైరెక్టర్స్



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 22( వార్త ప్రభ)** రామానుజన్ జన్మదినం సందర్భంగా మండలంలోని అనిగండ్లపాడు లోని శ్రీ చైతన్య హైస్కూల్లో స్కూల్ డైరెక్టర్స్ నగేష్, నరేష్ ఆధ్వర్యంలో సోమవారం మాథ్స్ డే ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంభందించిన వివిధ రకాల ప్రాజెక్టులను సులభమైన పద్దతిలో రూపొందించి వాటిని చక్కగా వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామానుజన్ గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడని, ఆయన కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# సేవా మూర్తి కి అరుదైన గౌరవ పురస్కారం

**కోయ సుధ కి అమరావతి విశిష్టసేవా పురస్కారం-2025**





**విజయవాడ /మైలవరం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి):**సేవా మూర్తి, ఎన్టీఆర్ జిల్లా మైలవరం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ కి అరుదైన గౌరవ పురస్కారం లభించింది.ఆమె ప్రముఖుల చేతులు మీదుగా అమరావతి విశిష్టసేవా పురస్కారం-2025 అవార్డు అందుకున్నారు.చాంబర్ ఆఫ్ రియాల్టర్స్ అండ్ బిల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పి4 మార్గదర్శికుల మహోత్సవం అమరావతి విశిష్ట సేవా పురస్కారాల ప్రధాన మహోత్సవము-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు.విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)సారధ్యంలో అమరావతి విశిష్ట సేవ పురస్కారాల అవార్డుల ప్రధాన మహోత్సవం జరిగింది.ఈ సందర్భంగా సమాజానికి సేవలందిస్తున్న,అలాగే %ూ%4 మార్గదర్శికులను గుర్తించి వారిని ఘనంగా సత్కరించారు.మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశేష సేవలు అందిస్తున్న కోయ సుధ ను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ,యాకర్ ఉదయభాను,వాసవ్య మహిళామండలి కీర్తి బొల్లినేని,ఎ.నాగమల్లేశ్వర రావు ఘనంగా సత్కరించారు.సమాజానికి అనేక సేవలందిస్తున్న కోయ సుధ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెచ్చుకున్నారు.అలాగే మదర్ థెరీసా, అబ్దుల్ కలామ్, ఎన్టీఆర్ అవార్డు లు అందుకొన్న కోయ సుధ కి ఈ అరుదైన గుర్తింపు రావడం మైలవరానికే గర్వకాణం.ఈ సందర్భంగా పురప్రముఖులు,తోటి ఎన్ జి ఒ లు ,అనేక మంది పెద్దలు, కోయ సుధ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

**కోయ సుధ ను సత్కరించిన ట్రస్ట్ సభ్యులు:** మైలవరం పట్టణంలోని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ అధ్యక్షులు కోయ సుధ ని ట్రస్ట్ ట్రస్ట్ సభ్యులు కలిసి ఘనంగా సత్కరించారు.సుధ ను సత్కరించిన వారిలో డి.విజయలక్ష్మి, కవిత, నాగమణి,ఉష,నాగలక్ష్మి, అరుణ,లిల్లీ తదితరులు ఉన్నారు.

# సిద్ధాంతి శివాజీ కీ, శ్రీ వాణి కీ మహా నంది పూరస్కార అవార్డు తో ఘనంగా సన్మానం



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 22( వార్త ప్రభ)** తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రాస్టు వారి ఆధ్వర్యంలో రాజమండ్రి లో ఆదివారం పెనుగంచిప్రోలు మండలం ముచ్చిం తాల గ్రామం కు చెందిన విశ్వబ్రాహ్మణ సంగీలు వాస్తు సిద్ధాంతి చెల్లాల శివాజీ కి పెనుగంచిప్రోలు కు చెందిన రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ మహిళా విభాగం అధ్యక్షురా లు కల్లూరి శ్రీ వాణి కీ మహా నంది పురస్కారం అవార్డు ఆ అందజేశారు, ఈ అవార్డు రావడం తో శివాజీ, శ్రీవాణి, లు సంఘానికి గ్రామానికి పేదవారికి ఎంతో సేవ చేసి అన్ని రంగాల్లో ముందుండి నేనున్నాను అని ప్రతి స్నేహితులకి ప్రతి సంఘ సభ్యులకు మిత్రులకి బంధువులకి ఎన్నో సూచనలు సలహాలు ఇచ్చేవారు, వీరి కీ ఈ అవార్డు రావడం పట్ల పెనుగంచిప్రోలు మండల విశ్వబ్రాహ్మణ సంగీలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ న్నారు.

## బాస్కెట్ బాల్ విజేత నూజివీడు సిద్ధార్థ కళాశాల జట్టు



**నూజివీడు : డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు డీఏఆర్ కళాశాలలో ఈ నెల 19, 20 తేదీల్లో కృష్ణా యూనివర్సిటీ ఇంటర్ కళాశాల బాస్కెట్బాల్ టోర్నమెంట్ పోటీల ఫైనల్లో పోటీల ఫైనల్లో నిర్వహించారు. విజయవాడ కేబీఎన్ కళా శాల జట్టుపై నూజివీడు సిద్ధార్థ కళాశాల జట్టు గెలుపొంది వరుసగా రెండోసారి ప్రథమ స్థానం కైవసం చేసుకుందని సిద్ధార్థ కళాశాల కరెస్పాం0 క్రీడాకారుడికి బహుమతి అందిస్తున్న అధ్యాపకులు డెంట్ గొల్లపూడి రవి ఆదివారం తెలిపారు. క్రీడాకారులను సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, అంజాద్, పీజీ సెంటర్ ఫిజికల్ డైరెక్టర్లు శంశాక్, రాజ్ గోపాల్ తదితరులు అభినందించి బహుమతులు అందించారు.

## కెడీసీసీ బ్యాంకు వద్ద సహకార ఉద్యోగుల ఆందోళన



**పెడన డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు తమ ఆందోళన ఉధృతం చేశారు. జిల్లా కేంద్ర సకార బ్యాంకు వద్ద ఉద్యోగులు సోమవారం నాడు తమ నిరసనను వ్యక్తం చేశారు. పిఏసిఎస్ ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. జీవో నెంబర్ 35 రద్దు చేయడంతో పాటు పదవి విరమణ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. తమ కోరికలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళనను కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ దీక్ష నెల రోజులపాటు ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నారు. ఈ ధర్ణ కార్యక్రమంలో జన్యావుల రామాంజనేయులు యార్లగడ్డ రామ్ మోహనరావు మట్టా రవికుమార్ భోగేశ్వరావు గురుసేవ బ్రహ్మయ్య వెంకటరత్నం పామర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## యల్.బి.ఆర్.సి.ఈ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**మైలవరం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి):**భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనం, ఇంజనీరింగ్ లో గణిత శాస్త్రం యొక్క ఉపయోగాలు విద్యార్థులకు వివరించారు.ఈ సంవత్సరం జె.యన్ .టి.యు, కాకినాడ వారు డిసెంబర్ 16 నుంచి 22 వరకు "మ్యాథమెటిక్స్ వీక్" గా ప్రకటించారని తెలిపారు.జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా యల్.బి.ఐ.ఆర్.సి.ఈ లో ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ విభాగం మ్యాథమెటిక్స్ అధ్యాపకులు సంయుక్తంగా విద్యార్థిని, విద్యార్థులకు గణిత సంబంధిత పోటీలను నిర్వహించారు థార్షిక - పోస్టర్ ప్రజంటేషన్ , లాజిక్ లెన్స్ -పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు గేట్ మ్యాథ్ క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి డా.డి విజయ్ కుమార్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెష్ మెన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.టి.సత్యనారాయణ ,మ్యాథ మెటిక్స్ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా సంస్కృతి అభివృద్ధి తురగా కృషి ఎనలేనిది

**తురగా కు ఘన సన్మానం**



**రాజమహేంద్రవరం డిసెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశ్వ సాహితీ కళా వేదిక తూర్పు గోదావరి డాక్టర్ అంబేద్కర్ జిల్లా, ఆంధ్రా ప్రదేశ్ తెలుగు భాష సాంస్కృతి శాఖ శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ రాజమహేంద్రవరం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గోదావరి కవితా ప్రవాహ తరంగాలు 2025 జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేసి తెలుగు భాష సంస్కృతి అభివృద్ధిని కాంక్షించి సాహిత్యం ద్వారా చేస్తున్న అమూల్య కృషికి గౌరవ పూర్వకముగా గోదావరి పురస్కారం 2025 కాకినాడకు సంబంధించిన సాహిత్య వేత్త నటుడు విశ్రాంతి పోస్టు మాస్టర్ డాక్టర్ తురగా సూర్యారావు కు దుశ్శాలువాలతో , జ్ఞాపిక ప్రశంసా పత్రంతో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సత్కరించారు.చైర్ పర్సన్ శ్రీ విశ్వసాహితీ కళావేదిక కొల్లి రమావతి, ఉభయగోదావరి జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.